# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

శనివారం
07.03.2026


## గాంధీనగర్ అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం గర్భిణీలకు శ్రీమంతం

- ముఖ్య అతిథిలుగా కౌన్సిలర్లు వంగాల శ్రీనివాస్ కొండ రాజశేఖర్ ఆధ్వర్యంలో

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య సూపర్వైజర్ అంజమ్మ ఆదేశాల మేరకు గాంధీనగర్ అంగన్వాడి కేంద్రంలో ఏఎల్ యంఎస్సి కమిటీ మీటింగ్ చేయడం జరిగింది కౌన్సిలర్లు వంగాల శ్రీనివాస్. కొండ రాజశేఖర్ ఆధ్వర్యంలో మరియు సీడీపీఓ సౌందర్య సూపర్వైజర్ అంజమ్మ ఆదేశాల మేరకు గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం మరియు చిన్న పిల్లలకు అన్నప్రాసన చేయడం జరిగింది తల్లులు పిల్లలు టీచర్ శ్రీవాణి ఆయా విజయ గర్భిణీలు బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.







## అనారోగ్యంతో చనిపోయిన దుబ్బాక రాములు వారి కుటుంబాన్ని పరామర్శించిన టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలోని ఆంధ్రజ్యోతి ప్రెస్ రిపోర్టర్ దుబ్బాక శివ తండ్రి దుబ్బాక రాములు స్వర్గస్తులైన వారి చిత్రపటానికి నివాల్పులు అర్పించిన వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన టీపీసీసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో కామారెడ్డి కౌన్సిలర్లు, గడ్డం మీది మహేష్, భూపతి,జూలూరి సుధాకర్, సాయిబాబా,రంగ రమేష్ గౌడ్,శ్రీనివాస్, ఉన్నారు.



## శ్రీ రాజరాజేశ్వర వ్యాపారుల సంఘం బద్ది పోచమ్మ వీధి ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ కార్యక్రమం

- శ్రీ రాజరాజేశ్వర వ్యాపారుల సంఘం బద్ది పోచమ్మ వీధి అధ్యక్షులు పిన్నింటి హన్మాండ్లు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

శ్రీ రాజరాజేశ్వర వ్యాపారుల సంఘం బద్ది పోచమ్మ వీధి ఆధ్వర్యంలో వ్యాపార సంఘ సభ్యుల అందరి సహాయ సహకారాలతో రాజన్న సన్నిధిలో జరిగిన శివకళ్యాణ మహోత్సవమునకు విచ్చేసిన భక్తులకు అధ్యక్షులు పిన్నింటి హన్మాండ్లు ఆధ్వర్యంలో 300 మందికి పులిహోర పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసినం ఇట్టి కార్యక్రమంలో వ్యాపారుల సంఘం గౌరవాధ్యక్షులు ప్రతాప రామకృష్ణ యెల్ల పోశెట్టి కూర దేవయ్య నక్క వేణు కుసాల హరీష్ బెంద్రం తిరుపతిరెడ్డి వంగల శ్రీధర్ గంప రాజు ముద్ర కోలా లింబాద్రి మంత్రి రమేష్ వ్యాస్ గణేష్ బొడ్ల రమేష్. దయ్యాల శ్రీనివాస్ గజవాడ శ్రీనివాస్ చాడ రాజేష్ ఎల్ల శ్రీనివాస్ అంకం రమేష్ వ్యాపారుల సంఘం సభ్యులందరూ ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.












# అధునాతన 'ప్రెస్ క్లబ్' నిర్మించుకుందాం

## - మంత్రి పొంగులేటి

### - డబ్ల్యూజేఐ వినతికి సానుకూల స్పందన

### అక్రిడేషన్ కమిటీలో డబ్ల్యూజేఐకి - ప్రాతినిధ్యం కల్పించాలని విజ్ఞప్తి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి మార్చి 6:**

జిల్లా కేంద్రంలో అధునాతన 'ప్రెస్ క్లబ్' నిర్మించుకుందామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శు క్రవారం ఉదయం ఖమ్మంలోని తన నివాసంలో మంత్రి పొంగులేటిని కలిసిన వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) ఖమ్మం జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, కో కన్వీనర్లు యెన్నబోయిన శ్రీనివాస రావు, అమరనేని రామకృష్ణ, ఖమ్మం నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు బొడ్డుపల్లి రవీందర్ తదితరులు, జర్నలిస్టులకు సంబంధించిన పలు అంశాలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా మరియు నియోజక వర్గ కేంద్రాల్లో అధునాతన ప్రెస్ క్లబ్ భవనాలు నిర్మించాలని, ఖమ్మం జిల్లా అక్రిడేషన్ కమిటీలో 'డబ్ల్యూజేఐ' ప్రతినిధులకు ప్రాతినిధ్యం కల్పించాలని, అక్రిడేషన్ కార్డుల మంజూరుకు సంబంధించిన కొన్ని నిబంధనలను మార్చాలని విజ్ఞప్తి చేశారు. యూనియన్ ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఖమ్మంలో అధునాతన 'ప్రెస్ క్లబ్' నిర్మించుకుందామన్నారు. ఇప్పుడున్న ప్రెస్ క్లబ్ జర్నలిస్టుల అవసరాలకు ఏ మాత్రం సరి పోవడం లేదని, అక్కడ కనీసం పార్కింగ్ స్థలం కూడా లేదని, ఎక్కువ మంది కూర్చోవడానికి ఇబ్బందిగా వుందని డబ్ల్యూజేఐ ప్రతినిధులు మంత్రి దృష్టికి తెచ్చారు. కొత్త ప్రెస్ క్లబ్ నిర్మాణానికి అవసరమైన స్థలం కేటాయించి, అధునాతన భవనం నిర్మించాలని కోరారు. అలాగే, అన్ని నియోజక వర్గ కేంద్రాల్లోనూ స్థలాలను కేటాయించి, ప్రెస్ క్లబ్ భవన నిర్మాణాలను చేపట్టాలని, వీటి నిర్మాణాలు పూర్తి అయ్యే వరకూ తాత్కాలికంగా నియోజక వర్గాల్లో నిరుపయోగంగా వున్న వున్న ప్రభుత్వ భవనాలను కేటాయించాలని కోరారు. అవకాశం వున్న చోట ఇందిరమ్మ మోడల్ హౌసులను ప్రెస్ క్లబ్బుల నిర్వహణకు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

**ఖమ్మం జిల్లా 'అక్రిడేషన్ కమిటీ'లో ప్రాతినిధ్యం కల్పించండి**

'వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా' ప్రతినిధులకు ఖమ్మం జిల్లా 'అక్రిడేషన్ కమిటీ'లో స్థానం కల్పించాలని మంత్రి పొంగులేటిని యూనియన్ ప్రతినిధులు కోరారు. ఇది 2017లో ట్రేడ్ యూనియన్ యాక్టు క్రింద నమోదు చేయబడిన సంస్థని, 'భారతీయ మజ్దూర్ సంఘ్'కు అనుబంధంగా పని చేస్తుందని చెప్పారు. అయితే, కొన్ని కారణాల వల్ల ఈ సంఘానికి అక్రిడేషన్ కమిటీల్లో ప్రాతినిధ్యం దొరక లేదని తెలిపారు. తమ యూనియన్ ప్రతినిధులకు కూడా ఖమ్మం జిల్లా 'అక్రిడేషన్ కమిటీ'లో స్థానం కల్పించాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి, జిల్లా కలెక్టర్ తో మాట్లాడి 'డబ్ల్యూజేఐ' ప్రతినిధులకు కూడా 'అక్రిడేషన్ కమిటీ'లో స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు.

**అక్రిడేషన్ కార్డుల జారీలో ఇబ్బందికరమైన నిబంధనలను మార్చండి**

ఇటీవల తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన 'ది తెలంగాణ మీడియా అక్రిడేషన్ రూల్స్ 2025'లో కొన్ని అంశాలు జిల్లాల్లో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు 'అక్రిడేషన్ కార్డులు' పొందడంలో ఇబ్బందిగా మారాయని 'డబ్ల్యూజేఐ' ప్రతినిధులు మంత్రి పొంగులేటి దృష్టికి తెచ్చారు. ఈ సారి 2,000 నుండి 15, 000 వరకు సర్క్యులేషన్ వున్న పత్రికలకు (చిన్న పత్రికలు) అసలు జిల్లా కేంద్రంలో అక్రిడేషన్ కార్డులే ఇవ్వడం లేదని పేర్కొన్నారు. 15,000 నుండి 25, 000 వరకు సర్క్యులేషన్ వున్న పత్రికలకు ఒక్క జర్నలిస్టుకు మాత్రమే కార్డు(మండలం) ఇస్తున్నారని, ఫోటో గ్రాఫర్ కు కూడా లేదని తెలిపారు. 25,000 నుండి 75, 000 వరకు సర్క్యులేషన్ వున్న పత్రికలకు సహితం జిల్లా కేంద్రంలో ఒక జర్నలిస్ట్, ఒక ఫోటో గ్రాఫర్, ఒక మండల జర్నలిస్ట్ కు మాత్రమే అక్రిడేషన్ కార్డులు ఇస్తున్నారని, ఒక వేళ జిల్లా కేంద్రంలో పత్రికను ముద్రిస్తే, ఒక కార్డు ఆధనంగా ఇస్తున్నారని వివరించారు. ఇవి ఆయా పత్రికల్లో పని చేస్తున్న ఫీల్డ్, డెస్క్ జర్నలిస్టులకు ఏ మాత్రం సరిపోనందున, ప్రతి కేటగిరీలో కార్డులు పెంచాలని, జిల్లా కేంద్రాల్లో పని చేసే క్రైమ్, స్పోర్ట్స్, కల్చరల్, ఎడ్యుకేషన్ జర్నలిస్టులకు కూడా రాష్ట్ర స్థాయిలో ఇచ్చినట్లు 'అక్రిడేషన్ కార్డులు' ఇవ్వాలని, పని చేస్తున్న డెస్క్, వెబ్ సైట్, ఫ్రీలాన్స్, కేబుల్ టీవీ జర్నలిస్టులందరికీ కార్డులు మంజూరు చేయాలని 'డబ్ల్యూజేఐ' ప్రతినిధులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.



# వేములవాడలో ఘనంగా శివపార్వతుల కళ్యాణం

### - లక్షలాది భక్తుల సందడి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న శివకళ్యాణ మహోత్సవాల్లో భాగంగా శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఆలయ పార్కింగ్ స్థలం వద్ద ఏర్పాటు చేసిన శివార్చన వేదికను రంగురంగుల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు ఉదయం రాజన్న ఆలయంలో స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలు, ధ్వజారోహణం, బలిహరణ వంటి కార్యక్రమాలను వేద మంత్రాల నడుమ అర్చకులు నిర్వహించారు. అనంతరం శివార్చన వేదిక వద్ద ఎదుర్కోలు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వరుడి తరఫున రామకృష్ణ వరకట్నంగా వెయ్యి కోట్లు కావాలని కోరగా, అమ్మవారి తరఫున ఆలయ ఈఓ శ్రీమతి ఎల్. రమాదేవి అంగీకరించారు.అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై మంగళవాయిద్యాల నడుమ శ్రీ పార్వతి సమేత రాజరాజేశ్వర స్వామివారి ఉత్సవమూర్తులను తీసుకొచ్చి కళ్యాణ తంతును వైభవంగా నిర్వహించారు. ఈ శివపార్వతుల కళ్యాణాన్ని తిలకించేందుకు సుమారు 50 వేల మందికి పైగా భక్తులు హాజరయ్యారు.కన్యాదాత దంపతులుగా శ్రీ ఈశ్వరగారి సురేష్, శ్రీమతి నాగలక్ష్మి పాల్గొన్నారు. ఆలయం తరఫున ఈఓ శ్రీమతి ఎల్. రమాదేవి వారికి పట్టు వస్త్రాలను అందజేశారు.వేములవాడ మున్సిపాలిటీ తరఫున గౌరవనీయులు ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు శ్రీ ఆది శ్రీనివాస్ గారు, మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు కుటుంబ సమేతంగా హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు.భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గీత బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు.కళ్యాణానికి విచ్చేసిన భక్తులకు త్రాగునీరు, అన్నప్రసాదం వంటి ఏర్పాట్లు చేసి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు.శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా విజయవంతంగా నిర్వహించబడిందని ఆలయ ఈఓ శ్రీమతి ఎల్. రమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రజాప్రతినిధులు, భక్తులు, వివిధ శాఖల అధికారులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

















# 99 రోజుల ప్రజాపాలన భాగంగా మొదటిరోజు ఫుల్ మామిడి గ్రామంలో డ్రగ్స్ రహిత జీవనశైలి అనుసరిస్తానని ప్రతిజ్ఞ చేశారు

- గ్రామ సర్పంచ్ దాన నర్సింలు
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య
- నవాబు పేట్ ఎస్సై పుండ్లిక్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, 5వ థీమ్ 'పిల్లల భద్రత - డ్రగ్స్ కు అడ్డుకట్ట' ఈ రోజు భారీ అవగాహన సదస్సు నిర్వహించారు.

**నార్కోటిక్ సిఐ ఏ పూర్ణేశ్వర్ మాట్లాడుతూ.**

మహమ్మారి పట్ల యువత, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. తొలుత సరదాగా ప్రారంభమయ్యే చిన్న చిన్న అలవాట్లు కాలక్రమేణా ప్రాణాంతకమైన వ్యసనాలుగా మారి, వ్యక్తిగత జీవితంతో పాటు సమాజాన్ని కూడా సర్వనాశనం చేస్తాయని హెచ్చరించారు. ముఖ్యంగా పసిపిల్లలను డ్రగ్స్ ఊబిలోకి దించడం అనేది క్షమించరాని నేరమని, అటువంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. విద్యార్థులు చెడు స్నేహాలకు, అలవాట్లకు దూరంగా ఉండి, క్రమశిక్షణతో కూడిన ఉత్తమ అలవాట్లను పెంపొందించు కోవాలని ఆయన సూచించారు., డ్రగ్స్ అనేది కేవలం ఒక వ్యక్తిగత సమస్య కాదని, ఇది ఒక 'ఆర్గనైజ్డ్ క్రైమ్' (వ్యవస్థీకృత నేరం) అని అభివర్ణించారు. మన రాష్ట్ర అభివృద్ధిని, దేశ భవిష్యత్తును దెబ్బతీయడానికి శత్రువుల చేతిలో డ్రగ్స్ ఒక మారణాయుధంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పౌరుడు ఈ విషయంపై పూర్తి అవగాహన కలిగి




ఉండాలని, సమాజంలో డ్రగ్స్ సరఫరా లేదా వాడకం గమనిస్తే వెంటనే 1908 అధికారులకు సమాచారం అందించాలని కోరారు.అదేవిధంగా, విద్యార్థుల భద్రతపై దృష్టి సారిస్తూ వారికి 'గుడ్ టచ్ - బ్యాడ్ టచ్' పై అవగాహన కల్పించారు. చిన్న వయసులోనే తమకు ఎదురయ్యే అసౌకర్యాలను గుర్తించి, ధైర్యంగా తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. విద్యార్థులు జీవితంలో ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని, ఆ లక్ష్య సాధన కోసం నిరంతరం కృషి చేయాలే తప్ప పక్కదారి పట్టకూడదని హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో . ఎమ్మార్వో ,డిప్యూటీ ఎమ్మార్వో , సెక్రెటరీ నితిన్ , మాజీ సర్పంచ్ భీమ్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ రామకృష్ణారెడ్డి, సుధాకర్ వివిధ శాఖల అధికారులు పాల్గొని డ్రగ్స్ వల్ల కలిగే శారీరక, మానసిక ఆర్థిక నష్టాలను వివరించారు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాన్ని కూల్చేసిన జిహెచ్ఎంసి అధికారులు

- ఎంఈఎస్ హౌసింగ్ కాలనీ అక్రమ నిర్మాణం పై కఠిన చర్యలు
- అక్రమ నిర్మాణానికి చెక్

**మల్కాజిగిరి నీలగిరి వార్త**

మల్కాజిగిరి అల్వాల్ సర్కిల్ పరిధిలో మరోసారి అక్రమ నిర్మాణాల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. మచ్చ బొల్లారం 133 డివిజన్ లోని ఎం.ఈ. ఎస్ హౌసింగ్ కాలనీలో రహదారి ఆక్రమణకు సంబంధించిన వివాదం ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదు ద్వారా బయటపడింది. అనంతరం అధికారులు చేపట్టిన విచారణలో నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి లేఅవుట్ మ్యాప్న మార్పులు చేసినట్లు బయటపడింది. ఈ ఘటనలో సంబంధిత వ్యక్తి 30 అడుగుల రహదారి భాగాన్ని ప్లాట్లో భాగంగా చూపిస్తూ భవన నిర్మాణానికి అనుమతి పొందినట్లు తేలింది. కాలనీలోని ప్లాట్ నంబర్ 10 మరియు 11ల మధ్య ఉ న్న 30 అడుగుల వెడల్పు గల రహదారి భాగాన్ని ఆక్రమిస్తూ భవన నిర్మాణానికి అనుమతి పొందినట్లు స్థానికులు ఆరోపించారు. ఈ విషయాన్ని ఎం.ఈ. ఎస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రజావాణి కార్యక్రమంలో అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. కాలనీలోని పార్క్ స్థలం మరియు రహదారి మార్జిన్ను ఆక్రమించి నిర్మాణానికి అనుమతి పొందారని వారు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేపట్టారు. పాత రికార్డులు, సర్వే పత్రాలు, లేఅవుట్ మ్యాపులు మరియు రహదారి మ్యాప్లను పరిశీలించిన అనంతరం అసలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. సర్వే నంబర్ 163 పార్ట్ ని ప్లాట్ నంబర్ 10 ఉత్తర భాగంలో సుమారు 130 చదరపు గజాల స్థలం 30 అడుగుల వెడల్పు గల రహదారి పరిధిలోకి వస్తుందని అధికారులు నిర్ధారించారు. అదే విధంగా సెక్షన్ 450 కింద సంబంధిత యజమానికి షోకాజ్ నోటీసులు కూడా జారీ చేశారు. తన భూమి రహదారి పరిధిలోకి రాదని యజమాని వాదించినప్పటికీ తగిన ఆధారాలు సమర్పించలేకపోవడంతో అధికారులు ఆ వివరణలను తిరస్కరించారు. పూర్తి స్థాయి విచారణ అనంతరం బిల్డింగ్ అనుమతులను రద్దు చేస్తూ తుది ఉత్తర్వులు జారీ చేశారు. ఉదయం అల్వాల్ జిహెచ్ఎంసి అధికారులు చర్యలు



చేపట్టి రహదారి స్థలంలో నిర్మించిన అక్రమ నిర్మాణాన్ని కూల్చివేశారు. దీంతో ఎం.ఈ.ఎస్ హౌసింగ్ కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేశారు. "మా రహదారి మాకు తిరిగి దక్కింది" అంటూ కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా చేసిన ఫిర్యాదు ఫలితంగా సమస్య పరిష్కారమైందని స్థానికులు పేర్కొన్నారు. ప్రజల సమస్యలను అధికారులకు తెలియజేస్తే స్పందన వస్తుందనే నమ్మకం పెరిగిందని వారు తెలిపారు. అల్వాల్లో జరిగిన ఈ ఘటన అక్రమ నిర్మాణాలపై కీలక మలుపుగా భావిస్తున్నారు. ప్రజా రహదారులు, పార్కులు వంటి ప్రభుత్వ స్థలాలను ఆక్రమించే ప్రయత్నాలు ఎవరైనా చేసినా చట్టపరమైన చర్యలు తప్పవని ఈ సంఘటన మరోసారి స్పష్టం చేసింది.

# గుర్తింపు లేని రిపోర్టర్లపై చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్, పోలీసులకు పిర్యాదు చేసిన కౌన్సిలర్ ఇర్షాద్

**తాండూరు, మార్చి 6 నీలగిరి వార్త :**


తాండూరులో గుర్తింపు లేని రిపోర్టర్లపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కౌన్సిలర్ ఇర్షాద్ జిల్లా కలెక్టర్, పోలీసులకు పిర్యాదు చేశారు. తాండూర్ పట్టణంలో ఇటీవలి కాలంలో కొంతమంది వ్యక్తులు ఎలాంటి అధికారిక గుర్తింపు లేకుండా "రిపోర్టర్" అనే పేరుతో తిరుగుతూ అమాయక ప్రజలను బెదిరించడం, డబ్బులు వసూలు చేయడం మరియు సమాజంలో గందర గోళం సృష్టించడం జరుగుతోం దన్నారు. నిజమైన జర్నలిజం అనేది సమాజానికి మార్గం చూపే గొప్ప బాధ్యత గల వృత్తి అన్నారు. ఎక్కడైనా అన్యాయం జరిగితే రిపోర్టర్లు బాధితుల తరపున నిలబడి న్యాయం సాధించడానికి కృషి చేసే వారిగా ఉంటారన్నారు. అయితే తాండూరులో కొందరు వ్యక్తులు కేవలం రూ. 200 రూ.300 కోసం అమ్ముడై నకిలీ రిపోర్టర్లుగా నటిస్తూ జర్నలిజం ప్రతిష్టను దెబ్బతీస్తున్నారు. కాబట్టి తాండూర్ పట్టణంలో "ప్రింట్ మీడియా రిపోర్టర్" పేరుతో పనిచేస్తున్న ప్రతి ఒక్కరి వద్ద జిల్లా కలెక్టర్ అనుమతితో డిపిఆర్ఓ (ఞఅర్తీఅఫ్ ా౧బఎశ్రీఱఛ =వశ్రీస్ఱశీఅం ాటటఱఛవతీ) కార్యాలయం ద్వారా జారీ చేసిన అధికారిక అక్రిడిటేషన్ కార్డు తప్పనిసరిగా ఉండాలి. సంబంధిత అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, ఎవరైతే అధికారిక అక్రిడిటేషన్ కార్డు లేకుండా రిపోర్టర్ పేరుతో తిరుగుతూ ప్రజలను మోసం చేస్తున్నారో వారి పై భారతీయ శిక్షాస్మృతి ,సంబంధిత చట్టాల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని ,జిల్లా ఎస్పీ ని గట్టిగా మనవి చేస్తున్నాను.నిజాయితీగా పనిచేసే అసలు జర్నలిస్టుల గౌరవాన్ని కాపాడటం కోసం నకిలీ రిపోర్టర్లను పూర్తిగా అరికట్టడం కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## సిరిసిల్ల ఒకటవ వార్డు రగుడు లో, హైమాస్ లైట్లను ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ 1వ వార్డు అధ్యక్షులు ఎలుక తిరుపతి

**నీలగిరి వార్త : జిల్లా ప్రతినిధి మార్చి 6**

నియోజక వర్గ ఇంచార్జీ కే.కే మహేందర్ రెడ్డి గారు సాంక్షన్ చేయించిన హైమాస్ లైట్ల ను, రగుడు ప్రధాన కూడలి, పోచమ్మ టెంపుల్ దగ్గర మరమ్మతులు చేయుస్తున్న ,1 వార్డు కాంగ్రెస్ అధ్యక్షులు ఎలుక తిరుపతి గారు.. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బూర నాగరాజు,కాసర్ల సతీష్, గుగ్గిళ్ళ గణేష్, దొంతుల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న డాలే లక్ష్మీ ప్రసన్న సాయి కిరణ్

**ఖమ్మం బ్యూరో నీలగిరి వార్త : మార్చి 06**

శుక్రవారం సాయంత్రం ఖమ్మం పట్టణం 40 డివిజన్లో నివాసం.ఉంటున్ననాయకురాలు నూర్జహాన్ కుమారుడు ఎస్ డి .సిరాజ్ మూడు రోజుల క్రితం అనారోగ్య సమస్యతో చనిపోయారు, వారిని పరామర్శించి ఆర్థిక సాయం చేయడానికి ఖమ్మం పట్టణ మాజీ మార్కెట్ చైర్మన్ డాలే లక్ష్మీ ప్రసన్న -సాయికిరణ్ తమ వంతు ఆర్థిక సాయం గా రూ 5,000/- రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ,40 డివిజను బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు చంటి (వాజిద్) , హమీద్. అక్రమ్ , ఎస్.కె గౌస్ మరియు 39వ డివిజను బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్ డి. సాజిద్ సి హెచ్. నరసారాం పండిట్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధి తన లక్ష్యం

- సుమారు రూ.5 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన
- సర్పంచ్ పబ్బత్ బాల కిషన్ గౌడ్

**అబ్దుల్లాపూర్మెట్ నీలగిరి వార్త (మార్చి 6):**

గ్రామ అభివృద్ధి తన లక్ష్యమని చిన్న బండ రావిరాల సర్పంచ్ పబ్బత్ బాలకిషన్ గౌడ్ అన్నారు.శుక్రవారం మండలంలోని చిన్న బండ రావిరాల గ్రామపంచాయితీ పరిధిలోని గోలేటి గ్రామంలోని రామాలయం వద్ద సుమారు రూ.5 లక్షల అంచనా వ్యయంతో నూతన సి సి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ పబ్బత్ బాలకిషన్ గౌడ్.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శిరీష శంకర్ రెడ్డి ,వార్డు సభ్యులు ఆకిటి రామకృష్ణారెడ్డి నా రెడ్డి రిషిత సతీష్ రెడ్డి రాపోలు మల్లేష్ బందారు సత్యనారాయణ చెరుకు భాగ్యమ్మ మరియు ,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ ఎస్.టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

**ఖమ్మం బ్యూరో నీలగిరి వార్త : మార్చి 06**

మీరు ఆదివాసీ సమాజ హక్కుల పరిరక్షణకు, వారి అభివృద్ధి మరియు సంక్షేమానికి చేస్తున్న సేవలు మరింత విస్తరించాలని కోరుకుంటు న్నాము.మీరు ఆరోగ్యంగా, ఆనందంగా ఉండి ఇంకా ఎన్నో సంవత్సరాలు ప్రజలకు సేవలు చేయాలని దేవుడిని ప్రార్థిస్తున్నాము. జన్మదిన శుభాకాంక్షలు అన్న. మద్దిశెట్టి సామేలు నేషనల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ఆంధ్రప్రదేశ్ & ఒరిస్సా స్టేట్ ఇంచార్జ్ఎన్పిపి పార్టీ ఎన్డీఏ కూటమి, ఎన్ వై సి



# తాగునీటి సమస్య తలెత్తకుండా చూడండి

- డంప్ యార్డ్ సమస్య పరిష్కరించండి
- మంత్రులకు మేయర్ కొలగాని శ్రీనివాస్ విజ్ఞప్తి

**కరీంనగర్ నీలగిరి వార్త :**

కరీంనగర్ ఇబ్బందులు పడుతున్న అత్యంత ప్రధాన సమస్య డంపు యార్డు సమస్య అని ఈ సమస్య పరిష్కారానికి మంత్రులు ప్రత్యేక కృషి చేయాలని కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ కోరారు. అదేవిధంగా కరీంనగర్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం చేసేందుకు కరీంనగర్లో ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. తద్వారా ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా అమృత్ 2.0 కింద చేపట్టిన పైప్ లైన్ నిర్మాణ పనులు నత్త నడకన సాగుతున్నాయని వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కరీంనగర్లో తాగునీటి సమస్యల పరిష్కారానికి మంత్రులు దృష్టి సారించాలని కోరారు. ఎల్ఎండి రిజర్వాయర్లో నీటి నిల్వలు తగ్గకుండా చర్యలు తీసుకోవాలని విన్నవించారు.



## కార్యసిద్ధిని కలిగించే దైవం శ్రీ లక్ష్మీ గణపతి స్వామి

- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

జిహెచ్ఎంసి కొంపల్లి సర్కిల్ పరిధి జయభేరి కాలనీ నల్ల పోచమ్మ ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్వహించనున్న శ్రీ లక్ష్మీ గణపతి, కాశీ విశ్వనాథ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... చేపట్టిన ప్రతి పనిలో విజయం చేకూర్చే దైవం వినాయకుడని, లక్ష్మీ గణపతి స్వామి కృపా కటాక్షాలతో ప్రజలంతా సంతోషంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఆదిరెడ్డి రవీందర్ రెడ్డి, సభ్యులు రామ్మోహన్, నరసింహ, నరేందర్ రెడ్డి, మహబూబ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, మనోజ్ కుమార్, విశ్వనాథ శర్మ, ఆదిరెడ్డి రాజిరెడ్డి, ఓబి రాజు, గోపాల్ రెడ్డి, మల్లారెడ్డి, జి రాజిరెడ్డి, సంజీవరెడ్డి, సదానందం, విలాస్ కుమార్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ని కలిసిన కొలన్ హన్మంత్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

లితెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారి సలహాదారులు (ప్రజా వ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా, వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి మరియు అధికార ప్రతినిధి డీసీసీ మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి కి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేసి, వారి రాజకీయ ప్రయాణం మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్ ముదిరాజ్,మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల సంజీవరెడ్డి,కే ఏం గౌరీష్,బట్ట పాలకృష్ణ,గడ్డం రాజేందర్ రెడ్డి,మన్నే రాజు, లక్ష్మ రెడ్డి,మైసిగారి శ్రీనివాస్, రషీద్, ఆలేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## బ్లేడు తో భార్యపై భర్త దాడి.. తీవ్ర గాయాలపాలైన భార్య..

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వైనం..
రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం గంగన్నగూడ గ్రామంలో ఘటన..
బ్లేడుతో భార్యపై భర్త దాడి చేసిన ఘటన రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం గంగన్నగూడ గ్రామంలో చోటుచేసుకుంది అదే గ్రామానికి చెందిన పసుల అమృత పై భర్త యాదయ్య బ్లేడుతో చేతులపై దాడి చేయడంతో తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం షాద్ నగర్ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు...



## 99 రోజుల ప్రజా పాలనలో భాగంగా

- ఆర్కతల గ్రామంలో పారిశుద్ధ పనులు నిర్వహించిన
- గ్రామ సర్పంచ్ గంజాయి రేణుక రాములు

**నీలగిరి వార్త ప్రతినిది**

నవాబు పేట్ మండల పరిధిలోని ఆర్క తల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ప్రతి వార్డులో మోరీలు సాఫ్ట్ చేయించడం చెత్త తీసివేయడం రోడ్ల పక్కన ఉన్న మొక్కలు నన్ను తీసి ఇచ్చి శుభ్రపరచడం జరిగిందని సర్పంచ్ పేర్కొన్నారు అదేవిధంగా ఆర్కతల గ్రామము ప్రతి వార్డు శుభ్రంగా ఉండడమే ధ్యేయంగా ప్రతిరోజు కొత్త కొత్త కార్యక్రమాలు చేపట్టి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించే విధంగా కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ రేణుక రాములు పేర్కొన్నారు. ఉప సర్పంచ్ శివ లీల భాగయ్య, వార్డ్ మెంబర్లు, శ్రీశైలం, వెంకటయ్య, కావలి అంజయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు బాధ్యతతో కృషి చేయాలని





- నార్కోటిక్ సిఐ ఎ.పూర్ణేశ్వర్
- నవాబుపేట్ సర్పంచ్ గాజుల గూడెం నరసింహారెడ్డి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబుపేట మండలం**

ప్రభుత్వం ప్రత్యేకంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నవాబుపేట మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ గాజులగూడెం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని బస్టాండు నుండి పాఠశాల విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నవ ఒబర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. మాదకద్రవ్యాల వినియోగంతో యువత నిండు ప్రాణాలను కోల్పోయి భవిష్యత్తును కోల్పోతుంద న్నారు. మాదకద్రవ్యాల మహమ్మారిని రాష్ట్ర సరిహద్దుల వరకు తరిమికొట్టి,తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ వల్ల కలిగే సామాజిక అనర్థాలపై ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు కోరల్లో చిక్కి ఎంతోమంది యువత భవిష్యత్తు నాశనమవుతోంది.. ఎన్నో కుటుంబాలు చితికిపోతున్నాయి, తలిదండ్రుల ఆశలు అడియాశలవుతున్నాయి. ఇలాంటి అరాచక శక్తులను సమాజం నుంచి ఏరిపారేయాలని విద్యరులకు సూచించారు. అక్రమ మద్యం నియంత్రణ, మాదక ద్రవ్యాల నిర్మూలనకు అంకితభావంతో పని చేస్తున్నారు అని గుర్తు చేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నార్కోటిక్ సిఐ ఎ.పూర్ణేశ్వర్,నవాబుపేట ఎస్సై జీ.పుండ్లిక్, వికారాబాద్ ఏ ఆర్ ఐ శ్రీశైలం,మండల ఎమ్మార్వో జీ. బుచ్చయ్య, డిప్యూటీ ఎమ్మార్వో నవీన్ కుమార్, ఎంపిడిఓ అనురాధ, గ్రామ సర్పంచ్ నర్సింహా రెడ్డి ,గ్రామ పంచాయతీ కార్యదర్శి, నవనీత భానుప్రియ,ప్రయివేట్, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ఉపసర్పంచ్ లు వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కొమిరి శెట్టి సాయిబాబా

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడ లో నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు , గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా. కార్యక్రమంలో భాగంగా ఉపవాస దీక్షలో ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బురాన్, తాహెర్, ఖాదర్ ఖాన్,మక్బూల్,అజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## వివాహవేడుకలో పాల్గొన్న ప్రముఖ నాయకులు

**మియాపూర్ నీలగిరి వార్త**

మియాపూర్ నివాసి మద్దూరి గంగాధర శాస్త్రి రమాదేవి ల కుమార్తె సహిత్య వర్షిణి వివాహం శ్రీనివాస రాఘవ తో బ్రహ్మారాంబ మల్లికార్జున కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది. ఈ శుభ వేడుకకు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జగ్గదీశ్వర్ గౌడ్ , కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బండి రమేష్ , జి.వి.రావు, అలాగే యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, చైర్మన్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నాయకులు నూతన దంపతులు శ్రీనివాస రాఘవ ,సహిత్య వర్షిణి దంపతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి, వారి దాంపత్య జీవితం ఆనందం, ఐశ్వర్యం, ఆయురారోగ్యాలతో నిండిపోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సమ్మెట ప్రసాద్ , బాబ్జీ , సత్యనారాయణ , ప్రేమ్‌చంద్, సుధీర్, నాని, శరత్, వంశీ, రత్నచారి తదితరులు పాల్గొని నూతన దంపతులకు తమ శుభాకాంక్షలు తెలిపారు.



## షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణను కలుసుకున్న సిఐ సీతారాం

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

షాద్ నగర్ పట్టణ నూతన ఇన్స్పెక్టర్ గా విధుల్లో చేరిన కే.సీతారాం శుక్రవారం స్థానిక అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి) లక్ష్మీనారాయణను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఏసీపి కార్యాలయంలో అధికారి లక్ష్మీనారాయణ ను కలుసుకొని శాలువాతో సన్మానించారు. అనంతరం ఒక పూల మొక్కను బహుకరించారు.



## రామప్రభు ఆధ్వర్యంలో నీలిమా హైట్స్ లో అపార్ట్మెంట్స్ లో మహిళా దినోత్సవ వేడుకలు

**మియాపూర్ నీలగిరి వార్త**

శుక్రవారం మియాపూర్ 240 డివిజన్, ప్రగతి నగర్ లోని నీలిమా హైట్స్ అపార్ట్మెంట్స్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రముఖ సామాజిక సేవకుడుఅట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అపార్ట్మెంట్ మహిళలు, పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళల కోసం వినోదాత్మక ఆటలు నిర్వహించారు. అందులోమ్యూజికల్ చైర్స్, ప్రొటెక్ట్ యువర్ బెలూన్,ఫిల్ ద వాటర్ బాటిల్,తగ్ ఆఫ్ వార్ వంటి ఆటలు నిర్వహించి మహిళలను ఆనందపరిచారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరికీ ప్రోత్సాహక బహుమతులు ప్రకటించారు. అలాగే మొదటి బహుమతి 5,000 రూపాయలు అలాగే రెండో బహుమతి 3,000 రూపాయల విలువచేసే గిఫ్ట్ ప్రకటించడం విశేషంఈ సందర్భంగా అట్టేపల్లి రామప్రభు మాట్లాడుతూ, మహిళలు సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. వారికి గౌరవం ప్రోత్సాహం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు, పిల్లలు, నివాసితులు ఏ ఏ. ఆర్. పి. టీం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

శుక్రవారం ఉదయం వికారాబాద్ పట్టణ పరిధి గంగారం లో ఉన్న డంపింగ్ యార్డ్‌ను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యర్థాల నిర్వహణ విధానం, శుభ్రత, వ్యర్థాల వర్గీకరణ మరియు పారిశుధ్య చర్యలపై అధికారులతో మాట్లాడారు. డంపింగ్ యార్డ్‌లో చెత్తను సక్రమంగా వర్గీకరించి శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పర్యావరణానికి హాని కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెత్తను తడి, పొడి వ్యర్థాలుగా వేరు చేసి రీసైక్లింగ్ చర్యలను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంతాల్లో శుభ్రతను కచ్చితంగా పాటించాలని, దుర్వాసన ,కాలుష్యాన్ని తగ్గించే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పట్టణం లో 28 వ వార్డ్ ను సందర్శించి వార్డ్ సమస్య ల పై ఆరా తీశారు. ప్రతి ఇంటికి వెహికిల్ తిరిగి 100% తడి, పొడి చెత్త సేకరణ జరగాలని, వెహికిల్ లో జియో ట్యాగింగ్, సౌండ్ సిస్టం ఏర్పాటు చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థ లు అదనపు కలెక్టర్ సుధీర్,మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి, వైస్ చైర్మన్ అర్ద సుధాకర్ రెడ్డి,మున్సిపల్ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ను విజయవంతంగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట మున్సిపాలిటీ లో జరిగిన పరిశుభ్రత కార్యక్రమం లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సూర్యాపేట మున్సిపాలిటీ లో 99 రోజుల పాటు వివిద ప్రభుత్వ శాఖ ల సహకారంతో ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలు నిర్వహించాలని అ అధికారులకు సూచించారు. 99 రోజుల ప్రోగ్రామ్ లో శానిటేషన్, రోడ్డు భద్రత, భవన నిర్మాణాల అనుమతులు, విద్య, పిల్లల భద్రత, వ్యవసాయం, మహిళా భద్రత, మహిళ ఆర్థిక వికాసం, పిల్లల భద్రత, డ్రగ్స్ నిర్మూలన వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులు భాగస్వాములు కావాలని అన్నారు. మున్సిపాలిటీ నుండి కల్నల్ సంతోష్ బాబు విగ్రహం వరకు ర్యాలి గా వెళ్లి ప్రతిజ్ఞ చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది మాట్లాడుతూ మున్సిపాలిటీ ఆద్వర్యంలో ప్రభుత్వ సూచనల ప్రకారం ప్రజా పాలన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు చెప్పారు.




మున్సిపల్ కమీషనర్ హన్మమంతరెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమాల నిర్వహణ కౌన్సిలర్ లు, వార్డు సిబ్బంది సహకారం తో నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫి వుల్లా, ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, వార్డు కౌన్సిలర్ లు, మున్సిపల్ ఇ ఇ కిరణ, ఎస్ ఐ సారగండ్ల శ్రీనివాస్, టిపివో సోమయ్య, జూనియర్ అసిస్టెంట్ లు గౌసుద్దిన్, ఎస్ ఎస్ ఆర్ ప్రసాద్, యాదగిరి , మెప్మా ఇంఛార్జ్ శ్వేత, తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీకగా హుజూర్ నగర్ లో ఘనంగా ఇఫ్తార్ విందు

## - ఇఫ్తార్ విందులో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్.

**నీలగిరి వార్త,హుజూర్ నగర్**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ఉస్మానియా మసీదులో శుక్రవారం ముస్లిం యువకులు ఘనంగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నూతనంగా ఎన్నుకోబడిన మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రంజాన్ మాసం పవిత్రత,ఉపవాస దీక్షల ద్వారా మనుషుల్లో సహనం,సేవాభావం, సోదరభావం పెరుగుతాయని అన్నారు. ముస్లిం సోదరులు పాటిస్తున్న ఉపవాసాలు సమాజానికి ఐక్యత,శాంతి,పరస్పర గౌరవం అనే సందేశాన్ని ఇస్తాయని అన్నారు. అన్ని మతాల ప్రజలు కలిసిమెలిసి జీవించడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని తెలిపారు. మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసం ప్రేమ, సహనం, రస్పర గౌరవాన్ని నేర్పే పవిత్రమైన నెల అని అన్నారు. ఇలాంటి ఇఫ్తార్ విందులు సమాజంలో మత సామరస్యాన్ని పెంపొందించేందుకు దోహద పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ రావు, హుజూర్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గెల్లి రవి,వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకరి శివరాం యాదవ్,మూడో వార్డు కౌన్సిలర్ సులువ చంద్రశేఖర్, 19వ,వార్డు కౌన్సిలర్ వల్లపుదాసు కృష్ణ,6వ,వార్డు కౌన్సిలర్ శీలం శీను, ప్రజాప్రతినిధులు సయ్యద్ రఫీ,బాజీ ఉల్లా, షేక్ జానీ పాషా,మ్యారేజ్ బ్యూరో మజీద్,



మొహమ్మద్ యాసిన్,అలీ రజాలి,బాబా షఫీ,అజార్,సోహెల్,గౌస్, సలీం, ముఖిద్, ఇమ్రాన్,సమీర్,సైఫ్, అయ్యుబ్,నాగుల్ మీరా,నసీర్,రషీద్, ముస్లిం యువకులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవరకొండ మున్సిపాలిటీ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మానవహారం




## - హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ పున్న శైలజ వెంకటేశ్వర్లు

**దేవరకొండ నీలగిరి వార్త**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రణాళిక ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్ పర్సన్ వార్డు కౌన్సిలర్లు మెట్మా మున్సిపల్ సిబ్బంది తో కలిసి దేవరకొండ పట్టణంలో భారీ మానవహారం నిర్వహించారు. పట్టణంలోని మీనాక్షి హోటల్ డిండి చౌరస్తా వద్ద మానవహారం నిర్వహించారు. పురపాలకలో 99 రోజులు చేపట్టాల్సినటు వంటి కార్యక్రమాలపై మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వందలాది మంది ఒకరి చేతులు ఒకరు పట్టుకుని రోడ్డుకు ఇరువైపులా నిలబడి ప్రగతి నినాదాలు చేశారు. అభివృద్ధి లక్ష్యం: ప్రభుత్వం నిర్దేశించిన 99 రోజుల లక్ష్యాలను సాధించడంలో ప్రజల భాగస్వామ్యం అవసరమని, పట్టణ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు. డిండి చౌరస్తా ప్రాంతం జనసందోహంతో కిక్కిరిసిపోయింది. స్థానిక నాయకులు, విద్యార్థులు, మహిళలు ఈ మానవహారంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ పున్న శైలజ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రజల ముంగిటకే పాలనను అందించడమే ఈ ప్రణాళిక ముఖ్య ఉద్దేశమని, రాబోయే రోజుల్లో దేవరకొండ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలుపుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పూర్ణచందర్, ఏఈ రాజు, మేనేజర్ ముసిని అర్చన, శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ గౌడ్, రాకేష్, మున్సిపల్ కౌన్సిలర్లు నేనావత్ సుకన్య సేవ్య నాయక్ గుండాల పద్మ అంజయ్య పులిజాల భవాని జ్ఞానేశ్వర్, మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ కార్మికులు మరియు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# స్వయంభు రేపాల శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దర్శనానికి మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

- స్వామివారి ఆశీస్సులతో భక్తులకు సేవ..
- బొల్లం మల్లయ్య యాదవ్ చేతులు మీదుగా అన్నదానం ప్రారంభం..
- రేపాల జాతరలో ప్రత్యేక ఆకర్షణగా బొల్లం మల్లన్న..
- తిలకం దిద్ది స్వాగతం పలికిన మహిళలు..
- జాతరలో మార్మోగిన మల్లన్న.. మల్లన్న...

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి06**

మునగాల:మండలపరిధిలోని రేపాల గ్రామంలో వెలసిన స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో జరుగుతున్న పావనమైన జాతర మహోత్సవాలు గత పది రోజులుగా అత్యంత భక్తి శ్రద్ధలతో, ఆధ్యాత్మికోత్సాహంతో కొనసాగుతున్నాయి. ఈమహోత్సవాల చివరి దినమైన శుక్రవారం వసంతోత్సవ మహోత్సవం ( గాందోలి) సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తజన సందోహంతో నిండిపోయి, భక్తి పరవశ వాతావరణం అలుముకుంది. ఈ పవిత్ర సందర్భంలో కోదాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ స్వామివారి దివ్య సన్నిధికి విచ్చేసి, పరమ భక్తి భావంతో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. స్వామివారి పాదసేవను ఆచరించి దివ్య అనుగ్రహం, కృపాకటాక్షాలు పొందారు. అనంతరం బీ.ఆర్.ఎస్.పార్టీ నాయకులు, కార్యకర్తలు మల్లయ్య యాదవ్ కి గజమాలతో ఘన స్వాగతం పలికి సత్కరించారు. మహిళలు తిలకం దిద్ది స్వాగతం పలికారు. మల్లన్న అభిమానులు, యువకులు మల్లన్న, మల్లన్న అంటూ జాతరలో వసంతోత్సవం సంబరాలు జరుపుకున్నారు. అనంతరం బొల్లం మల్లయ్య యాదవ్ చేతుల మీదుగా పుణ్యప్రదమైన మహా అన్నదాన సేవా కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. స్వామివారి ప్రసాదంగా భావించి భక్తజనులకు భక్తి భావంతో అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ,రేపాల గ్రామంలో వెలసిన స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి మహిమ అపారమైందని, ఈ దివ్య క్షేత్రాన్ని దర్శించిన ప్రతి భక్తులపై స్వామివారి దివ్య అనుగ్రహం, ఐశ్వర్యం, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థించారు. భక్తులందరికీ స్వామివారి శాంతి, సౌభాగ్యం, క్షేమం కలగాలని ఆకాంక్షించారు. ఈ మహోత్సవ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య దర్శనం చేసుకొని భక్తుల కుటుంబాల సౌఖ్యం,



సమృద్ధి, ఐశ్వర్యం కోసం పూజలు నిర్వహించామని తెలిపారు. స్వామివారి దివ్య కృపాకటాక్షాలు సమస్త భక్తజనులపై నిత్యం ప్రసన్నంగా ఉండాలని మనసారా ప్రార్థించారు. ఆలయం అంతా భక్తులతో జై లక్ష్మీనరసింహస్వామి జై అంటూ నినాదించారు. ఈకార్యక్రమంలో రేపాల సర్పంచ్ మొగిలిచర్ల సత్యనారాయణ, పల్లి ఆదిరెడ్డి,సారిక పెద్ద రామయ్య, గుండు దేవదాసు, గండు హనుమంతు,పోనుగోటి రంగా, మొగిలిచర్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావు ని కలిసిన దేవరకొండ మున్సిపాలిటీ 16వ వార్డు కౌన్సిలర్ కేతావత్ రూప్ల నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మున్సిపాలిటీ 16వ వార్డు కౌన్సిలర్ కేతవత్ రూప్ల నాయక్ ఇటీవల నూతనంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా ఆయన మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావు ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 16వ వార్డు కౌన్సిలర్ గా బీఆర్ఎస్ పార్టీ విజయం గురించి చర్చించడం జరిగింది. అనంతరం కౌన్సిలర్ కేతావత్ రుప్లా నాయక్ ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్నయక్రమంలో మాధవరం నరసింహ రావు ,సోములు, అలానే శ్రీధర్ రావు, చిట్టిపోలు శ్రీధర్ తదితరులు ఉన్నారు.



# విద్యార్థులు లక్ష్యంతో చదవాలి మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 06**

మునగాల:పదవ తరగతి పరీక్షలు సమర్పిస్తున్న సందర్భంగా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, మోటివేషన్ కల్పించడం కోసం జిల్లా ఎస్పీ నర్సింహ గారి ఆదేశాల మేరకు శుక్రవారం మునగాల పోలీసులు మండల పరిధిలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల నందు విద్యార్థినిలకు లక్ష్యాలు సాధించడం అంశంపై అవగాహన కల్పించారు. సందర్భంగా ఎస్సై ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యం ఏర్పాటు చేసుకుని చదవాలని లక్ష్యం కోసం నిరంతర కృషి సాధన చేయాలని కోరారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న మన విద్యార్థులు ఆందోళన చెందకుండా ఒత్తిడికి గురవ్వకుండా మనసుపెట్టి చదవాలని మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరారు. సందిగ్ధమున్న పాఠ్యాంశాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని కోరారు. శ్రద్ధతో ఇష్టంతో చదివితే ఏదైనా సాధించవచ్చు అని సూచించారు. పరీక్షలు బాగా రాసి మంచి ఉత్తీర్ణత సాధించి విద్యనుభ్యసిస్తున్న పాఠశాలకు పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అవకాశాలనుసద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# లిటిల్ ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూల్లో స్వపరిపాలన దినోత్సవం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూల్లో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. చిన్నారులు ఒకరోజు ఉపాధ్యాయులుగా తమ తమ శాఖలతోపాటు ఉపాధ్యాయులుగా తరగతి గదిలో సందడి చేశారు ప్రధానమంత్రి ముఖ్యమంత్రి గవర్నర్ మంత్రులతో పాటు ఎమ్మెల్యేలు ఎంపీలుగా ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులుగా అధ్యంతం పాఠశాలలో సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చెరిపెల్లి రాజేష్ మాట్లాడుతూ చిన్నారులు అద్భుతమైనటువంటి బోధనతోపాటు తరగతి గదిలో చేసిన సందడి ఆధ్యాంతం ముచ్చటేసింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర ఆధ్వర్యంలో ఘన సన్మానం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర సభ్యుడు వనం చంద్రశేఖర్ పద్మ ల దంపతులను వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ మిత్ర దేవరకొండ ప్రెసిడెంట్ ఇదం రాములు శుక్రవారం ఆయన నివాసానికి వెళ్లి శాలువతో సన్మానించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ లయన్స్ క్లబ్లో ప్రతి సభ్యుడు పుట్టినరోజులు వివాహ వార్షికోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో సెక్రెటరీ మాకం చంద్రమౌళి, జెడ్ సి వనం శ్రీనివాసులు, సీనియర్ లయన్ మెంబర్ ఎంజెఎఫ్ డాక్టర్ పి జె సామ్సన్,ముసిని అంజన్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికురాలు మృతి

## - 5,000 ఆర్థిక సహాయం అందించిన మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ పున్న శైలజ వెంకటేశ్వర్లు

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ కార్మికురాలుగా పనిచేస్తున్న అందుగుల మంగమ్మ శుక్రవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న దేవరకొండ పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ పున్న శైలజ వెంకటేశ్వర్లు వారి కుటుంబానికి 5,000 రూపాయలను మున్సిపల్ కమిషనర్ కు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నజీర్ అహ్మద్, మున్సిపల్ ఏఈ రాజు, శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ గౌడ్, నేనావత్ సేవ్య నాయక్, గుండాల అంజయ్య , పులిజాల పులిజాల జ్ఞానేశ్వర్ మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# గ్రామ పంచాయతీ వర్కర్స్ సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ ఎంపిడిఓ వినతి పత్రం

ఖమ్మం బ్యూరో నీలగిరి వార్త మార్చి 06

తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఖమ్మం రూరల్ మండల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం రోజున జలగం నగర్ లో యండిఓ కార్యాలయం లో యండిఓ కె.రవికూమార్ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు పెరుమాళ్ళ పల్లి మోహన్ రావు మాట్లాడుతూ పంచాయతీ వర్కర్స్ ని ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించాలని,మల్టిపరపస్ విధానం రద్దు చేయాలని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, ప్రభుత్వమే పంచాయతీ వర్కర్స్ యాబై లక్షల ఇన్సూరెన్స్ చెల్లించాలని, కొత్తగా వచ్చిన సర్పంచ్ లు పంచాయతీ వర్కర్స్ అక్రమంగా తొలగించాటాన్ని ఆపు చేయాలని, చనిపోయిన కుటుంబానికి వారి వారసులకు ఉద్యోగం ఇవ్వాలని, అవసరం వున్న పంచాయతీ లో వర్కర్స్ ని నియమించాలని, పంచాయతీ వర్కర్స్ అందరికీ రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్.ఈ కార్యక్రమంలో పంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వంగర ధర్మేందర్ మండల నాయకులు చరణ్ రమేష్ వెంకన్న నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.అభినందనలు పెరుమాళ్ళ పల్లి మోహన్ రావు.సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు.



# మార్గదర్శి చిట్ ఫండ్ ఎండిని సన్మానించిన చిట్ ఫండ్ అసోసియేషన్ ఎండితో ఆర్థిక పరిస్థితులపై సుదీర్ఘ చర్చ

కరీంనగర్ నీలగిరి వార్త

మార్గదర్శి చిట్ ఫండ్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి శైలజా కిరణ్ కరీంనగర్ బ్రాంచ్‌ను సందర్శించిన సందర్భంగా, ఆమెను కలుసుకునే అవకాశం మాకు లభించింది. ఈ సందర్భంగా ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు ప్రజల్లో ఆర్థిక క్రమశిక్షణతో పాటు పొదుపు అలవాటును పెంపొందించడంలో చిట్ ఫండ్స్ పాత్ర గురించి సార్ధకమైన చర్చ జరిగింది. ఈ సందర్శన సందర్భంగా, చిట్ ఫండ్ రంగానికి ఆమె అందిస్తున్న నాయకత్వం సేవలను గుర్తిస్తూ కరీంనగర్ జిల్లా చిట్ ఫండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున ఆమెను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సమావేశం ఎంతో ప్రయోజనకరంగా సాగి, సమాజానికి బాధ్యతాయుతమైన ఆర్థిక సేవలను అందించడంలో చిట్ ఫండ్ రంగం ముఖ్యమైన పాత్ర పోషిస్తోందని మరింతగా స్పష్టం చేసింది.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు పెంట శ్రీనివాస్ ముఖ్య కార్యదర్శి చీటీ సత్య నారాయణ రావు కోశాధికారి అల్లంకి రంజిత్ కుమార్.రాష్ట్ర ఉపాధ్యక్షులు హనుమాండ్ల రాజిరెడ్డి రాంమోహన్ రావు ఇంకా కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.



# మిత్రుల బృందం ఆధ్వర్యంలో టీడబ్ల్యూజేఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పాల్వాయి జానయ్య కు ఘన సన్మానం

నీలగిరి వార్త, సూర్యాపేట:-

జనవరి 23న జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) సూర్యాపేట జిల్లా 4వ మహాసభ లో సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా పాల్వాయి జానయ్య ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల మీడియా మిత్రులు. పట్టణ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భముగా సూర్యాపేట జిల్లా స్పెషాలిటీ హోటల్ నందు ఘనంగా శాలువా, పూల బొకేతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మిత్ర బృందం సభ్యులు మాట్లాడుతూ మారుమూల గ్రామం తుంగతుర్తి, మండలం కేతేపల్లి, నల్గొండ జిల్లా కు చెందిన పాల్వాయి జానయ్య అతి చిన్న వయసులో విలేకరి వృత్తి లో రానించాలనే కోరికతో సూర్యాపేట పట్టణం లో,ఆంధ్ర ప్రభ, సూర్య, ఆదాబ్ హైదరాబాద్, నేడు సూర్య సేన పత్రిక సంపాదకులుగా రానిస్తూ తెలంగాణ ప్రభుత్వం గుర్తింపు పొందిన సంఘం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గా ఎన్నిక కావడం తన నిబద్ధత, కృషి, పట్టుదల కు నిదర్శనం అనీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో సుమన్ యువ సేన అధ్యక్షులు గుండా వెంకన్న,ఉపాధ్యాయులు గోపారపు రాజు, సీనియర్ జర్నలిస్టు, ఫోటోగ్రాఫర్ బచ్చు పురుషోత్తం, జర్నలస్టు మిత్రులు కొండ్లె



కృష్ణయ్య, మామిడి శంకర్, దుర్గం బాలు, బానుపురి సేవా బృందం నిర్వాహకులు శ్రీరంగం రాము, డో గుపర్తి ప్రవీణ్,యామా సంతోష్, బజ్జూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బచ్ ఫన్ ఆక్స్ఫర్డ్ గ్రామర్ హైస్కూల్లో ముందస్తు మహిళా దినోత్సవం

## - మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ పున్న శైలజ వెంకటేశ్వర్లు కు ఘన సన్మానం - ఉపాధ్యాయినీలను సన్మానించిన డైరెక్టర్స్





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని బచ్ ఫన్ ఆక్స్ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ శుక్రవారం ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల నూతనంగా ఎన్నికైన దేవరకొండ పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ పున్న శైలజ వెంకటేశ్వర్లను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాఠశాల మేనేజ్మెంట్ డైరెక్టర్ గుద్దేటి జంగయ్య మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని అందుకు ఉదాహరణనే దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ పున్న శైలజ వెంకటేశ్వర్లు అని తెలిపారు. అంది వచ్చిన అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఏ రంగంలోనైనా విజయ అవకాశాలు ఊరికే రావని సాధించి శోధించి ప్రయత్నిస్తే విజయం సాధించవచ్చు అని తెలిపారు. మహిళలు అటు కుటుంబ పోషణలతో పాటు ఉత్తమ గృహిణిగా రాజకీయవేత్తగా ఉపాధ్యాయు రాలుగా ఉన్నతమైనటువంటి ఉద్యోగాలలో సైతం ప్రత్యేకమైనటువంటి స్థానాన్ని కనపరుస్తూ మహిళా లోకాలకు ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని ఉపాధ్యాయినీలను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ మహిళలు తనకు తాను తక్కువ అంచనా వేసుకోవద్దని మహిళా సాధికారత వైపు అడుగులు వేయాలని తెలిపారు. ప్రిన్సిపాల్ బండారు నిచ్చల మాట్లాడుతూ మహిళా యొక్క ప్రగతి రాష్ట్రానికే కాకుండా దేశానికి ఎంతో అవసరమని తెలిపారు ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ గుద్దేటి జంగయ్య, ప్రిన్సిపాల్ బండారు నిచ్చల, దేవరకొండ పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, చైర్మన్ ఇల్లందుల శ్రవణ్ కుమార్, పున్న వెంకటేశ్వర్లు,డైరెక్టర్స్ ఆలంపల్లి మురళి, పోలా శ్రీను , వాస వెంకటేశ్వర్లు, ఎచ్చ శ్రీనివాసులు , మోర అశోక్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పీఎం సంసద్ ఖేల్ మహోత్సవ్ క్రీడాకారుల ప్రతిభకు వేదిక

## - అర్హత సాధించిన టీంలకు అంబేద్కర్ స్టేడియంలో క్రీడా పోటీలు షురూ..

కరీంనగర్ నీలగిరి వార్త

ఖేలోఇండియాలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపుమేరకు కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ తలపెట్టిన ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవం ప్రోగ్రాంలో భాగంగా శుక్రవారం రోజున కరీంనగర్ పార్లమెంట్ స్థాయి క్రీడా పోటీలు స్థానిక అంబేద్కర్ స్టేడియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం లోని అన్ని అసెంబ్లీ కేంద్రాల్లో వివిధ క్రీడా పోటీల్లో అర్హత సాధించి, విజేతలుగా నిలిచిన టీంలకు పోటీలు నిర్వహించారు. క్రీడా పోటీలకు ముఖ్య అతిథులుగా కరీంనగర్ , రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు గంగా డి కృష్ణారెడ్డి, రెడ్డబోయిన గోపి , నగరపాలక సంస్థ మేయర్ డిప్యూటీ మేయర్ కోలగని శ్రీనివాస్, సునీల్ రావు , కార్పొరేటర్లు హాజరయ్యారు. ఈ ప్రోగ్రాంకు హాజరైన ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన జీవన శైలిలో క్రీడలు ఒక భాగమని, క్రీడలు శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించుకునే కాకుండా, మానసిక సమస్యలను దూరం చేస్తాయన్నారు. ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయన్నారు. క్రీడలు క్రమశిక్షణ, బృందస్ఫూర్తి, చెట్టుగా పనిచేసే తత్వం, నాయకత్వ లక్షణాలు, వ్యూహరచన నైపుణ్యం, విమర్శనాత్మక ఆలోచన అలవాడేలా చేస్తాయన్నారు. భేటీ ఈ ఆధునిక కాలంలో విద్య ఎంత అవసరమో క్రీడలు అంతే అవసరం అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రతి ఏటా ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రతి పార్లమెంటు నియోజకవర్గం ఈ క్రీడలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ఈ క్రీడా పోటీలు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు ముఖ్యంగా యువతకు ఇదొక మంచి వేదిక అయిందన్నారు. పార్లమెంట్ పరిధిలో నిర్వహించే వివిధ క్రీడలకు మంచి రెస్పాన్స్ వచ్చిందని, అసెంబ్లీ స్థాయిలో జరిగిన పోటీల్లో విజేతలుగా నిలిచి అర్హత సాధించిన సాధించిన జట్టులకు పార్లమెంట్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పార్లమెంటు స్థాయిలో విజేతలుగా నిలిచే మొదటి, రెండవ స్థానం పొందిన టీం లకు ఈనెల 8 న బహుమతుల ప్రధానోత్సవం ఉంటుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిల్లపు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి,





కార్పొరేటర్ లు బోయిన్పల్లి ప్రవీణ్ రావు, కేపీ చంద్ర, నాంపల్లి శ్రీనివాస్ , తాటి ప్రభావతి, పెద్దపల్లి శ్రీలేఖ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ గుజ్జశ్రీనివాస్, ఎర్రం మహేష్, కరండ్ల మధుకర్, తణుకు సాయి కృష్ణ, శ్రవణ్, విమల్ తదితరులు పాల్గొన్నారు

# జియా చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు

- జియావుద్దీన్ జ్ఞాపకార్థం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ
- పది విద్యార్థులు పరీక్షలు బాగా రాయాలి
జియా సార్ కుమారుడు జావిద్

**తిరుమలాయపాలెం, నీలగిరి వార్త మార్చి 6:**

మండల పరిధిలోని సుబ్లేడు గ్రామానికి చెందిన అమరజీవి, యుటిఎఫ్ ఉమ్మడి రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు, ఖమ్మం జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యులు సయ్యద్ జియావుద్దీన్ గత ఏడాది గుండెపోటుతో మృతి చెందారు. జియా సార్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు నవతెలంగాణ ఖమ్మం రీజినల్ మేనేజర్ సయ్యద్ జావిద్ జియా చారిటబుల్ ట్రస్ట్ ను స్థాపించి సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా శుక్రవారం సుబ్లేడు జిల్లా పరిషత్ పాఠశాలలో ఆరవ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు పెన్నులు, పరీక్ష ప్యాడ్స్ సయ్యద్ జీయావుద్దీన్ జ్ఞాపకార్థం పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాలరావు అధ్యక్షతన జరిగిన సభలో గ్రామ సర్పంచ్ సంగబత్తుల స్వాతి రెడ్డి మాట్లాడుతూ.. జియా సార్ జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలకు చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం జియా సార్ కుమారుడు సయ్యద్ జావిద్ మాట్లాడుతూ.. తన తండ్రి జ్ఞాపకార్థం మరిన్ని సేవా కార్యక్రమాలకు చేపడతానని తెలిపారు. వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో బాగా రాసి పాఠశాలకు, మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ధైర్యంగా పరీక్షలు



రాయాలని చెప్పారు. మీకు భవిష్యత్తులో అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ రిటైర్డ్ టీచర్ వనవాసం జనార్ధన్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు సంగబత్తుల సుమన్ రెడ్డి, సీఐటీయూ మండల నాయకులు వశపోంగు వీరన్న, ఉపసర్పంచ్ భూక్యా కానీల్ కుమార్ నాయక్, యుటిఎఫ్ మండల అధ్యక్షుడు రవిబాబు, గ్రామ కాంగ్రెస్ పార్టీ వర్డ్ మెంబర్స్ భూక్యా అచ్చమ్మ, సతీష్,మాజీ సర్పంచ్ లు, భూక్యా వీరన్న నాయక్, మాజీ ఉపసర్పంచ్ బత్తుల వెంకటనారాయణ, మాజీ వర్డ్ మెంబర్స్, గుంజ యలమంద, గడ్డం కరుణాకర్ రెడ్డి, గంధసిరి నవీన్, చంద్ పాషా, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యల పరిష్కారానికి "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం

- వరంగల్ (పశ్చిమ) ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణ లో.- జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే, మేయర్, కలెక్టర్.- చీపుర్లు చేతబూని కార్యాలయ ఆవరణ లో శుభ్రత కార్యక్రమ నిర్వహణ.
- శానిటేషన్ ప్రతిజ్ఞ నిర్వహించిన అధికారులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

స్థానిక సమస్యల పరిష్కారానికి "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వరంగల్ (పశ్చిమ) ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి,కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణ లో ఎమ్మెల్యే మేయర్ కలెక్టర్ లు లాంఛనం గా జెండా ఊపి ప్రారంభించి, చీపుర్లు చేతబట్టి కార్యాలయ ఆవరణ లో శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భం గా నిర్వహించిన శానిటేషన్ ప్రతిజ్ఞ లో ప్రజాప్రతినిధులు కలెక్టర్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం వరంగల్ (పశ్చిమ)శాసన సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం ఈనెల 6 నుండి జూన్ 12 వరకు 99 రోజులపాటు ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడానికి ఆదేశాలు జారీ చేశారని, కార్పొరేషన్ ఆధ్వర్యం లో నిర్వహించిన కార్యక్రమం లో పాల్గొని మేయర్ కలెక్టర్ లతో కలిసి ప్రారంభించడం జరిగిందని, మన పట్టణాన్ని మనమే పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యత అని, చెత్త ను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్త డబ్బాల్లో వేసి స్వచ్ఛ ఆటో లకు అందజేయాలని అన్నారు.నగర మేయర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమ ముఖ్య ఉద్దేశం ఒక్కో రోజు ఒక్కో కార్యక్రమాన్ని చేపట్టి విజయ వంతం గా నిర్వహించాలని ఆదేశాలున్నాయని ప్రధానం గా శానిటేషన్ కు వారం రోజుల పాటు కార్యక్రమాలను కేటాయించారని, దీనితో పాటు నీటి సరఫరా తో పాటు మహిళా దినోత్సవ కార్యక్రమ నిర్వహణను కూడా షెడ్యూల్ లో చేర్చారని, ప్రజల భాగస్వామ్యంతో ఏ కార్యక్రమమైనా విజయవంతం అవుతుందని భావించి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని, అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రజలు సమన్వయంతో కలిసి పని చేసినపుడు అనుకున్న స్థాయిలో విజయవంతం అవుతాయని, ఇందుకోసం 66 డివిజన్ ల వ్యాప్తంగా ఉన్న కార్పొరేటర్లు, ప్రజాప్రతి నిధులు, పాల్గొంటారని తెలిపారు. ఇప్పటికే నగరంలో తడి పొడి చెత్తను వేరు చేసి అందించే కార్యక్రమాన్ని ప్రారంభించామని, ఇండోర్ పర్యటన కు వెళ్ళి అక్కడి పారిశుధ్య విధానాలను అధ్యయనం చేయడం వల్ల వాటి అమలుకు ప్రస్తుతం చక్కని అవకాశం దక్కిందని, నగరంలోని వాటర్ ట్యాంక్ (ఈ ఎల్ ఎస్ ఆర్)ఉన్న ఆవరణను శుభ్రంగా ఉంచుతూ వాటికి అనువైన లైటింగ్ ఏర్పాట్లు చేయడంతో పాటు నీటి సరఫరాలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని అన్నారు. పారిశుధ్యం, లైటింగ్ తదితర అంశాలకు సంబంధించి 99 రోజులలో అట్టి సమస్యలకు పరిష్కారం చూపుతామని ప్రజలందరూ ఈ కార్యక్రమాల్లో భాగస్వాములై విజయవంతం చేయాలని మేయర్ అన్నారు.హనుమకొండ జిల్లా కలెక్టర్/ బల్దియా కమిషనర్ మాట్లాడుతూ




ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను అమలు చేయడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఇందులో భాగం గా పర్యావరణాన్ని పరిరక్షించడం తో పాటు వివిధ సమస్యలను పరిష్కారం చేసి ఫైల్ పెండెన్స్ క్లియర్ చేయాలని ఇందులో కేవలం మున్సిపాలిటీ కాకుండా రూరల్ అడ్మినిస్ట్రేషన్ లు ముఖ్య భూమిక పోషిస్తాయని , ప్రతి విభాగానికి ఒక వారం కేటాయించి అందులో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించేలా చూడాలని, పి హెచ్ సి స్థాయిలో స్పెషలిస్ట్ డాక్టర్ లతో హెల్త్ క్యాంప్ ల ఏర్పాటు, రైతు వేదికల్లో రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, జీ డబ్ల్యూ ఎం సి పరిధి లో దాదాపు 90 శాతం ప్రాజెక్ట్ లు ప్రారంభోత్సవాలకు సిద్ధం గా ఉన్నాయని, ఉర్సు, భద్రకాళి వడ్డేపల్లి బండ్ లలో పనులు కొనసాగుతున్నాయని, వాటిని ప్రారంభించేలా చూస్తామని వాహన షెడ్డులో ఫిల్టర్ బెడ్లలో పేరుకు పోయిన స్క్రాప్ ను క్లియర్ చేసి అట్టి పరిసరాలను పరిశుభ్రంగా తయారు చేయాలని, నగరంలో సమగ్ర సనిటేషన్ నిర్వహణ కోసం ప్రతి డివిజన్ కు ముగ్గురు వాలంటీర్ను ఏర్పాటు చేసి వారి ద్వారా అవగాహన కలుగజేసి తడి పొడి చెత్తను వేరుగా అందించేలా చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. ఇటీవల ఏం ఆర్ ఎఫ్ ప్రాజెక్ట్ కు ఆమోదం లభించిందని ఇందులో భాగంగా సేకరించిన చెత్తను ప్రాసెస్ చేసి అందులోనుండి పొడి చెత్తను వేరు చేసి మిగిలిన అంత్యాలను సిమెంట్ ఫ్యాక్టరీ లకు పంపించడం జరుగుతుందని తెలిపారు. సి ఎన్ డి వేస్ట్ కోసం టెండర్ పిలవడం జరిగిందని అన్నారు. నగరంలో జంక్షన్లు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయని, గ్రాండ్ ఎంట్రెన్స్ లను స్మార్ట్ సిటీ లో ప్లాన్ చేశామని నగరం లో ఎంట్రీ అయ్యేక్రమం లో ఒక గ్రాండ్ లుక్ ఉంటుందని తెలిపారు. చిన్న చిన్న కారణాల వల్ల ఆగిపోయిన పనులను ఈ 99 రోజుల కార్యక్రమం లో పూర్తి చేస్తామని తెలిపారు. బల్దియా ప్రధాన కార్యాలయం లో గల వివిధ ఛాంబర్ లో స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టాలని ఏమైనా చెత్త చెదారం ఉంటే తొలగించి శుభ్రం చేసుకొని అందుకు సంబంధించిన ఫోటోలు తనకు పంపించాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమం లో స్థానిక డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, సి హెచ్ ఓ రమేష్, అకౌంట్స్ అధికారి శివ లింగం, ఇంచార్జ్ సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి, సమ్మయ్య, బిర్రు శ్రీనివాస్, ఏం హెచ్ ఓ డా.రాజేష్, హెచ్ ఓ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం

- పేదల సొంతింటి కల ఇందిరమ్మ ప్రభుత్వంలో నెరవేరుతుంది.
- నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శుక్రవారం గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ పరిధిలోని 16 వ డివిజన్ గరీబ్ నగర్ మరియు ధర్మారం గ్రామాలలో నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని, రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు శాలువాతో సన్మానించి, కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు.ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని,పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని,ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.



# కొత్తగూడెం రేడియో స్టేషన్ లో కట్టెకోలకు సత్కారం

- ఉగాది కవి సమ్మేళనంలో కవితా గానం
- నరసయ్యను అభినందించిన స్టేషన్ డైరెక్టర్ శంకర్రావు

**ఖమ్మం మార్చి 6:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం ఆకాశవాణి కేంద్రంలో ఖమ్మం జిల్లాకు చెందిన ప్రముఖ కవి, సీనియర్ జర్నలిస్ట్ కట్టెకోల చిన నరసయ్యకు ఘన సత్కారం లభించింది. కొత్తగూడెం రేడియో స్టేషన్ డైరెక్టర్ కొలిపాక శంకర్రావు ఆధ్వర్యంలో ఖమ్మం భద్రాది కొత్తగూడెం జిల్లాలకు చెందిన కవులు, కవయిత్రుల చేత శుక్రవారం పరాభవ నామ ఉగాది కవి సమ్మేళనం నిర్వహించారు. వ్యాఖ్యాతగా కట్టా రామకృష్ణ వ్యవహరించారు. ఈ కవి సమ్మేళనంలో కట్టెకోల చిన నరసయ్య అమానవీయ యుద్ధాలు అనే శీర్షికన రచించిన కవితను ఆలపించారు. ప్రపంచంలో ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఈ కవిత సమాజానికి అద్దం పట్టిందని ఆకాశవాణి కేంద్రం డైరెక్టర్ శంకర్రావుతో పాటు పలువురు నరసయ్యను అభినందించారు. అనంతరం కట్టెకోలను పూలు, పండ్లతో తువ్వాలు కప్పి ఘనంగా సత్కరించారు.




# నేలకొండపల్లి డిగ్రీ కళాశాలలో రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభం

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు రోజుల జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆలేటి పరంజ్యోతి తెలిపారు. "ఎకోస్ ఆఫ్ ది పాస్ట్, బీమ్స్ ఆఫ్ లైట్: ఎక్స్ ప్లోరింగ్ ది సైంటిఫిక్ పినామినా బిహైండ్ తెలంగాణ ఆర్కిటెక్చర్-2026" అనే అంశంపై రెండు రోజులపాటు జరిగే ఈ జాతీయ సదస్సుకు ఖమ్మం ఎస్ ఆర్ & బి జి ఎన్ ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మహమ్మద్ జాకీరుల్లా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విశిష్ట అతిథిగా ఖమ్మం మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బానోత్ రెడ్డి హాజరయ్యారు. అదేవిధంగా ప్రత్యేక అతిథిగా హైదరాబాద్ బివిఆర్ఐటి మహిళ ఇంజనీరింగ్ కాలేజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ తోటకూర రమేష్ లు హాజరై ప్రసంగిస్తూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న నెలకొండపల్లి డిగ్రీ కళాశాలలో ఇలాంటి జాతీయ సదస్సులు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటి సదస్సుల వల్ల విద్యార్థులకు విద్యార్థి దశ నుంచే పరిశోధన పట్ల అవగాహన కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా జాతీయ సదస్సు సావనీరును ఆవిష్కరించారు. అదేవిధంగా భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జరిగే ఈ సదస్సులో తెలంగాణలోని దేవాలయాలు, చారిత్రక కట్టడాలలో సైన్స్ యొక్క ప్రాధాన్యత గురించి తెలుసుకోవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో సదస్సు కన్వీనర్ డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. వెంకటేశ్వర రెడ్డి,ఐ క్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.రమేష్ ఇతర అధ్యాపక బృందం, వివిధ విశ్వవిద్యాలయాల నుండి వచ్చిన ప్రతినిధులు, అధ్యాపకులు , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు...




# ప్రజాపాలన లో అందరిని భాగస్వామ్యులు చేయండి

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో ప్రజా పాలన...ప్రగతి ప్రణాళిక ను విజయవంతం చేసేందుకు ప్రతీ ఒక్కరిని భాగస్వామ్యులను చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండల పరిషత్ కార్యాలయం లో శుక్రవారం సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 30 రోజుల యాక్షన్ ప్లాన్ ను. విజయవంతం చేయాలని సూచించారు. శాఖల వారీగా ఇచ్చిన. లక్ష్యాలను నూరు శాతం పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమాల అమలు లో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించాము షెడ్యూల్ ప్రకారం అన్ని కాదం సమన్వయంతో కార్యక్రమాలు విజయవంతం చేసి. ఆదర్శంగా నిలవాలని సూచించారు..ఈ సమావేశంలో తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు. పంచాయతీ సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.




# నేలకొండపల్లి కూసుమంచి రహదారిలో ఇంటర్ ఎగ్జామ్స్ రాసి వస్తుండగా ఎదురెదురుగా వచ్చి బైకులు ఢీ

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**



ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం పవర్ మేక్ పాత ఆఫీస్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఈప్రమాదంలో ఆరుగురు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు.ఇంటర్ పరీక్ష రాసిన అనంతరం విద్యార్థులు తమ గ్రామానికి వెళ్తుండగా నేలకొండపల్లి శివారులో కారును ఓవర్ టేక్ చేసే సమయంలో రెండు బైక్ లు ఎదురెదురుగా





ఢీకొన్నాయి. దీంతో బైక్ పై ఉన్న ఆరుగురు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు.అందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది.గాయపడ్డ విద్యార్థులను చికిత్స నిమిత్తం 108 లో నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జరిగిన రోడ్డు ప్రమాదం పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# కొత్తగూడెం ఆకాశవాణి కేంద్రంలో పొత్తూరికి సత్కారం

- ఉగాది కవి సమ్మేళనంలో కవితా గానం
- సీతారామారావును అభినందించిన స్టేషన్ డైరెక్టర్ శంకర్రావు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి మార్చి 6:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం ఆకాశవాణి కేంద్రంలో ఖమ్మం జిల్లాకు చెందిన ప్రముఖ కవి పొత్తూరి సీతారామారావుకు ఘన సత్కారం లభించింది. కొత్తగూడెం రేడియో స్టేషన్ డైరెక్టర్ కొలిపాక శంకర్రావు నేతృత్వంలో ఖమ్మం, భద్రాది కొత్తగూడెం జిల్లాలకు చెందిన కవులు, కవయిత్రుల చేత శుక్రవారం పరాభవ నామ ఉగాది కవి సమ్మేళనం నిర్వహించారు. వ్యాఖ్యాతగా కట్టా రామకృష్ణ వ్యవహరించారు. ఈ కవి సమ్మేళనంలో పొత్తూరి సీతారామారావు "పరాభవా మోదాన్ని ఇవ్వు" అనే శీర్షిక నా రాసిన కవితను ఆలపించారు. ఉగాది పర్వదినం సందర్భంగా సీతారామారావు మంచి కవితను ఆలపించారని ఆకాశవాణి కేంద్రం డైరెక్టర్ శంకర్రావుతో పాటు పలువురు ఆయనను అభినందించారు. అనంతరం పుత్తూరుకి పూలు, పండ్లు అందజేసి తువ్వాలు కప్పి ఘనంగా సత్కరించారు.




# 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ఇంట్లో వివాహ శుభకార్యానికి

- హాజరైన వివిధ పార్టీలకు చెందిన తూర్పు రాజకీయ ప్రముఖులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి తమ్ముడు కాలేశ్వర్ కళావతి దంపతుల పుత్రిక అయిన జాహ్నవికి అన్న కొమురయ్య భాగ్య దంపతుల పుత్రుడు సందీప్ తో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్, మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్,బిజెపి జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్, బిజెపిరాష్ట్ర నాయకులు కుసుమ సతీష్,కార్పొరేటర్లు దిడ్డి కుమార స్వామి, పల్లం పద్మ రవి, గుండు చందనా పూర్ణచందర్, మాజీ కార్పొరేటర్లు బయ్య స్వామి, రామ బాబురావు, దిడ్డి నాగరాజు, లతోపాటు వివిధ రాజకీయ నాయకులు హాజరైనారు.



# డంప్ యార్డ్‌లో మంటలు వ్యాపించకుండా చర్యలు

- జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తక్షణ చర్యలు చేపట్టిన అధికారులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండ నగరంలోని రాంపూర్ డంప్ యార్డ్‌లో ఏర్పడిన మంటలను వేగంగా అదుపులోకి తీసుకుని ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా అరికట్టినట్లు బల్దియా డీఆర్ఎఫ్ శానిటేషన్ ఉన్నతాధికారులు తెలిపారు.ఈ సందర్భంగా డీఎఫ్ఓ మాట్లాడుతూ వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు పెరగడంతో డంప్ యార్డ్‌లలో చెత్త కుప్పల్లో మంటలు చెలరేగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. ఈ నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ మరియు బల్దియా కమిషనర్ ఆదేశాల మేరకు డీఆర్ఎఫ్ సిబ్బంది, శానిటేషన్ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టారని తెలిపారు.సమాచారం అందిన వెంటనే అధికారులు, సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని అందుబాటులో ఉన్న వాటర్ ట్యాంకర్లు, సంప్‌ల ద్వారా నీటిని స్ప్రే చేయడంతో పాటు, బయో మిథనైజేషన్ ప్రక్రియ ద్వారా వచ్చే బయో ఎర్తింగ్ మెటీరియల్‌ను ఒకే చోట రాశిగా కాకుండా పొరలుగా (లేయర్లుగా) మార్చుతూ మంటలు ఇతర చెత్త కుప్పలకు వ్యాపించకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ చర్యల వల్ల మంటలను సమర్థవంతంగా అదుపులోకి తీసుకువచ్చామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ డా. రాజారెడ్డి, డీఎఫ్ఓ శంకర్ లింగం, ఎంహెచ్ఓ డా. రాజేష్, ఈఈ మహేందర్, ఎస్ఎఫ్ఓ రాజేశ్వర్ రావు, డీఆర్ఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రోటరీక్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ డిస్టిక్ 3150 మాడురి గణేష్అధ్యక్షుల ఆధ్వర్యంలో

- స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమంలో 16 మంచాల బహుకరణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మూడవ డివిజన్ ములుగు రోడ్డు స్వయంకృషి మహిళ సొసైటీ వృద్ధాశ్రమంలో వృద్ధులు ముసలి వారు నేలపై పడుకుంటున్నానని తెలిసి వారికి 16 మంచములు దాదాపు లక్ష రూపాయల వ్యయంతో దాతల సహకారంతో రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ వారు అందజేయడం జరిగింది. రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ అధ్యక్షులు మదూరు గణేష్ మాట్లాడుతూ వరల్డ్ వైడ్40 వేల క్లబ్బులు కొన్ని లక్షల మంది సభ్యులతో మా స్వంత ఖర్చులతో సేవ చేసే కార్యక్రమంలో మేము ముందంజలో ఉంటామని ఎనిమిది నెలలలో దాదాపుగా 10 లక్షల రూపాయల వ్యయంతో కుట్టు మిషన్లు పేదలకు సైకిల్ వాటర్ ప్లాంట్ ఫ్రిడ్జ్ వాటర్ కూలర్ హాస్పిటల్లో ప్రోటీన్ పౌడర్లు ఉచితంగా పంపిణీ కార్యక్రమాలు నిర్వహించినము వీరికి మెడికల్ గా ఏ అవసరం వచ్చినా ⁼అ దేవ మహేందర్ వారి కుమారులు డాక్టర్ విశాల్ రాజ్ జనరల్ మెడిసిన్ ఐతీ సాహస రాజా దేవ హాస్పిటల్ జేపీన్ రోడ్డు వారు అందుబాటులో ఉండి ఉచితంగా వారికి సర్వీస్ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ పొన్న హరినాథ్ కోశాధికారి బండారు కుమారస్వామి రోటరీ క్లబ్ ముఖ్య నాయకులు తోట




సంపత్ కుమార్, బేతి అశోక్, బాబు,జూలూరి కృష్ణమూర్తి , వద్నాల సదానందం దేవ మహేందర్ పోరండ్ల రత్నాకర్ నాయిని అనిల్ ,, కిరణ్ , బేతి రాజేందర్ , వేణు స్వయంకృషి సేవ సొసైటీ వారు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అలరించిన ఎర్రగుంట ఉన్నత పాఠశాల 62 వ వార్షికోత్సవం






- పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉన్నతం గా ఎదగాలి:-మండల విద్యా శాఖాధికారి వుండేటి ఆనంద కుమార్

**అన్నపురెడ్డిపల్లి, మార్చ్ 6,**

**నిలగిరి వార్త న్యూస్:-**

అన్నపురెడ్డిపల్లి మండలపరిధిలోని ఎర్ర గుంట ఉన్నత పాఠశాల నందు 62 వ వార్షికోత్సవం ను అంగరంగ వైభవం గా నిర్వహించారు,పాఠశాల ఇంచార్జ్ ప్రధానో పాధ్యాయులు గుత్తెన శంకర్ మహదేవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వార్షి కోత్సవం నకు ముఖ్య అతిథి గా మండల విద్యాశాఖ అధికారి ఉండేటిఆనంద కుమార్ పాల్గొని,పూర్వ విద్యార్థులను ఆదర్శం గా తీసుకుని ,చదువులో ఉన్నత శిఖరాలను అధిరోహించి,పుట్టిన ఊరికి, చదివిన పాఠశాలకు ప్రయోజనకారులుగా ఉండాలని పిలుపునిచ్చారు,ఈ సంద ర్భంగా పూర్వవిద్యార్థులు బోయిన పల్లి కవిత,కె లక్ష్మి, సునీత,వేముల రామారావు లను సన్మానించారు,క్రీడ,సాంస్కృతిక పోటీ లలో గెలుపొందిన విద్యార్థులకు బహు మతులు,ప్రశంసా పత్రాలు అందచేసారు. విద్యావిషయక అంశాలలో ఉన్నత శ్రేణిలో నిలిచిన వారికి మొత్తం 20,000 రూపా యల నగదుబహుమతులు అందచేసారు, ఈ కార్యక్రమం లో పెద్దిరెడ్డిగూడెం సర్పంచ్ సున్నం నాగభూషణం,ఉప సర్పంచ్ వేముల నరేష్,పురప్రముఖులు వేముల రమణ,గఫర్,పాఠశాల సంక్షేమా నిధి చైర్మన్ మోహన్ రావు ఉపాధ్యాయులు సునంద రెడ్డి,శాంత కుమారి, రాజ్యలక్ష్మి, బాబూరావు,బి వి,ప్రమీల రాణి, సుశీల, పద్మ, మోతిలాల్,జయరాం,ప్రసాద్,మీరా సాహెబ్, శ్రీనివాసరావు,విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక విజయవంతం చేయాలి జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నీలగిరి వార్త చండూరు/నల్గొండ మార్చి 6**

ప్రజా ప్రతినిధులు, అధికారులందరి సమన్వయం,సహకారంతో ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక ,99 రోజుల కార్యచరణ ప్రణాళికను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు.ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని లైన్ వాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్పెషలిస్ట్ డాక్టర్లతో ఏర్పాటుచేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని సందర్శించారు. పేదవారికి ప్రత్యేక వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుండి 31 వరకు జిల్లాలోని అన్ని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు,పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ఒకరోజు ఆరు రకాల ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.ఇందుకు గాను నిపుణులైన డాక్టర్స్ ను పిలిపించడం జరిగిందని, ముఖ్యంగా డెంటల్,ఓబీజీ, ఆర్తో,ఆప్తమాలజీ, పీడియాట్రిషన్ డాక్టర్ల చేత వైద్య పరీక్షలు నిర్వహించడమే కాకుండా, మందులు,తదుపరి వైద్య సేవలను అందిస్తున్నట్లు చెప్పారు.రోగులు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా ప్రత్యేకంగా ఒక ఐడి నెంబర్ ఇవ్వడం జరుగుతుందని, దాని ఆధారంగా వైద్య సేవలు అందించడంతోపాటు, భవిష్యత్తులో కూడా వైద్య సేవలు అందించనున్నట్లు వెల్లడించారు.స్పెషలిస్ట్ డాక్టర్లు ప్రతిరోజు రెండు, మూడు పీహెచ్సీలను కవర్ చేస్తూ ఇలా అన్నిపీ హెచ్ సిలను కవర్ చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం నుండి అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నదని,అంతేకాక రికార్డుల పరిష్కారం కూడా చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు అందరి సమన్వయంతో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లైన్ వాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆప్తమాలజీ, ఆర్తో,డెంటల్, ఇతర కౌంటర్ల తోపాటు, రిజిస్ట్రేషన్ కౌంటర్ ను పరిశీలించి రోగులతో ముఖాముఖి మాట్లాడారు. సమస్యలను విని తెలుసుకొని వారి సమస్యల పరిష్కారానికి డాక్టర్లను ఆదేశించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటిండెంట్ నేత నరసింహారావు,జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి,లైన్ వాడ యూపీహెచ్ సి డాక్టర్ ఇఫ్టేయార్,లైన్ వాడ కార్పొరేటర్ మహమ్మద్ ఖాజా సమయుద్దిన్ నదీమ్, డాక్టర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

ముఖ్యఅతిథిగా : మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి

**రామచంద్రపురం /నీలగిరి వార్త**



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ రోజు భారతీ నగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ ఎం.ఐ.జి కాలనీలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి హాజరై మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వచ్చి తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. విద్య, ఉపాధి మరియు సామాజిక రంగాల్లో మహిళలు మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాణి యాదవ్, విజయ, స్వర్ణ జ్యోతి, లత, విజయలక్ష్మి, అరుణ జ్యోతి, సునీత, రాధ, గాయత్రి, తార, చైతన్య తదితరులు పాల్గొన్నారు. కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జిల్లాకు ప్రతిష్టాత్మకం కోర్టు భవన నిర్మాణం

- నేడు(శనివారం) శంకుస్థాపన కార్యక్రమం
- అతిథులుగా హైకోర్టు న్యాయమూర్తులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

నూతనంగా నిర్మించ తలపెట్టిన కోర్టు భవనాల సముదాయం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి మరో ఆకర్షణగా నిలవనుంది. మరో 50 సంవత్సరాల అవసరాలు తీర్చేలా అత్యాధునిక వసతులతో నిర్మించ తలపెట్టిన భవన నిర్మాణానికి శనివారం ఉదయం శంకుస్థాపన జరగనుంది. పాత కోర్టు స్థానంలోనే సుమారు 5 ఎకరాల విస్తీర్ణంలో రూ.81 కోట్ల 60 లక్షల వ్యయంతో రూపుదిద్దుకోనున్న భవనంలో 12 రకాల న్యాయస్థానాలు కొలువుదీరేలా తీర్చిదిద్దనున్నారు. ఒక్కో అంతస్తు 21 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో భవన నిర్మాణం జరగనుంది. విశాలమైన కోర్టు హాళ్లు, ప్రతి అంతస్తులు ప్రత్యేకంగా వాష్ రూమ్ లు కక్షిదారులకు వెయిటింగ్ హాళ్లు కనీసం 300 కార్లకు పార్కింగ్ సౌకర్యం కల్పిస్తూ నూతన భవనం నిర్మించబోతున్నారు. సెల్లార్తోపాటు టెన్ ప్లస్ టు నిర్మాణ శైలితో రాబోయే రెండేళ్లలో పూర్తిస్థాయిలో భవన నిర్మాణాన్ని పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. ప్రతిష్టాత్మకంగా శంకు స్థాపన కార్యక్రమంన్యాయస్థాన భవన సముదాయానికి శనివారం శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు శుక్రవారం ప్రత్యేకంగా కోర్టు ప్రాంగణంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి పి నీరజ మాట్లాడుతూ.. ప్రతిష్టాత్మకంగా శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరిష్ కుమార్ సింగ్ వర్చువల్ విధానాల్లో శంకుస్థాపనలో పాల్గొంటున్నారని వెల్లడించారు. వీరితో పాటు హైకోర్టు న్యాయమూర్తి కం జిల్లా కోర్టు పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ తుకారాంజీ, జస్టిస్ కె లక్ష్మణ్, జస్టిస్ విజయసేన్ రెడ్డి, జస్టిస్ నందికొండ నర్సింగరావు, జస్టిస్ ఇవి వేణుగోపాల్, జస్టిస్ పుల్లా కార్తీక్, ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లోని న్యాయవాదులు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు సమావేశంలో న్యాయమూర్తులు శ్రీమతి బి పుష్పలత, శ్రీమతి రాధిక జైస్వాల్, శ్రీ పి లక్ష్మణ చారి, శ్రీ ఏ ప్రవీణ్ కుమార్, న్యాయవాదుల సంఘం సిరిసిల్ల వేములవాడ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావు, సదానందం సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.





# చంద్రగిరి గ్రామంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం చంద్రగిరి గ్రామంలో ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వారి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రగిరి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి నేత్ర వైద్య పరీక్షలు చేయించుకున్నారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ముత్త సంజన మహేష్ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థమాట్లాడుతూ గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి నేత్ర పరీక్షలు చేయించుకోవడం సంతోషకరమని తెలిపారు. అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్ చేయడంతో పాటు తగిన కళ్లజోడును కూడా అందజేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ యాజమాన్యానికి గ్రామ సర్పంచ్ ముత్త సంజన మహేష్ మరియు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.







# అఖిలేష్ మరణానికి కారణమైన అలెంబిక్ యాజమాన్యాన్ని కఠినంగా శిక్షించాలి

- ఫార్మా కంపెనీల అనైతిక పద్ధతులు ఆపేవరకు పోరాడుదాం.
- మెడికల్ రిప్రజెంటేటివ్స్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రవీంద్ర చారి మహేందర్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

అలెంబిక్ ఫార్మా కంపెనీలో 23 ఏళ్ల అఖిలేష్ మెడికల్ రిప్రజెంటేటివ్ గా చేరాడు. కుటుంబానికి తోడుగా ఉండాలని ఎన్నో ఆశలతో ఉద్యోగంలో చేరిన అఖిలేష్, యాజమాన్యం అనుసరిస్తున్న అనైతిక వ్యాపార పద్ధతులకు బలైపోయాడు. యాజమాన్యం పెట్టే వేధింపులు భరించలేక, టార్గెట్లు రీచ్ అయ్యేందుకు అనైతిక పద్ధతులకు పాల్పడాలని జడ్ బి ఎం రుద్రయ్య మరియు ఇతర మేనేజర్లు చేసిన ఒత్తిడిని తట్టుకోలేకపోయాడు.
చివరికి వేరే కంపెనీలో ఉద్యోగంలో చేరితే, అక్కడ కూడా యాజమాన్యంతో మాట్లాడి నీ ఉద్యోగం తీయించేస్తామని ఫోన్ కాల్లో బెదిరించారు. ఈ బెదిరింపులకు భయపడి అఖిలేష్ ప్రాణాలు కోల్పోయాడు. అఖిలేష్ మరణానికి అలెంబిక్ కంపెనీ యాజమాన్యమే బాధ్యత వహించాలి.

మా డిమాండ్లు:

- అలెంబిక్ యాజమాన్యాన్ని కఠినంగా శిక్షించాలి.
- బి ఎం రుద్రయ్యను మరియు సంబంధిత మేనేజర్లను తక్షణమే సస్పెండ్ చేయాలి.
- వారిని అరెస్ట్ చేసి, హత్య కేసు నమోదు చేసి జైలుకు పంపాలి.
- అఖిలేష్ కుటుంబానికి యాజమాన్యం తగిన నష్టపరిహారం చెల్లించాలి.

మిత్రులారా.. అఖిలేష్ లాగా ఇంకెందరో బలైపోవాలా? లేక ఎదిరించి పోరాడాలా? ఆలోచించండి.
ఈ చావులు అఖిలేష్తో ఆగవు. మరో కంపెనీలో మరొకరి ప్రాణం పోకముందే మనం మేల్కోవాలి. ఫార్మా కంపెనీలు తమ లాభాల కోసం అసాధ్యమైన టార్గెట్లు నిర్ణయించి, అవి రీచ్ కాకపోతే మన జీతంలో కొంత వెచ్చించి అయినా అనైతిక పద్ధతుల్లో టార్గెట్ పూర్తి చేయాలని మేనేజర్ల ద్వారా ఒత్తిడి తెస్తున్నాయి. మెడికల్ రిప్స్ జీవితాలతో ఆడుకుంటున్నాయి.ఫార్మా కంపెనీల అనైతిక వ్యాపార పద్ధతులను అరికట్టే వరకు పోరాడాలి. అఖిలేష్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు మనమంతా ఐక్యంగా పోరాడుదాం. మీ పోరాటానికి టిఎంఎస్ఆర్ యు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు సంతోష్, షకీల్ పాషా, సహాయ కార్యదర్శులు ఏం సంతోష్, నయీముద్దీన్, కోశాధికారి శ్రీకాంత్ మరియు మెడికల్ రిప్రజెంటేటివ్స్ కామారెడ్డి జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు.



# శ్రీ శ్రీ గౌరీ సమేత ఓంకారేశ్వర స్వామి దేవాలయ చతుర్థి వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలోని జయశంకర్ కాలనీలో శ్రీ శ్రీ గౌరీ సమేత ఓంకారేశ్వర స్వామి దేవాలయం కళ్యాణ మహోత్సవం శ్రీ వీరశైవ లింగాయత్ సమాజ్, శ్రీ శ్రీ గౌరీ సమేత ఓంకారేశ్వర స్వామి దేవాలయం వారు ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమంలో పాల్గొన్న టీపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు,గడ్డమీది మహేష్, భూపతి,సాయిబాబా, చేవెళ్ల రాజు,రంగా రమేష్ గౌడ్, రాజశేఖర్,బల్ల శ్రీనివాస్, పండు శ్రీకాంత్, గుడి కమిటీ సభ్యులు, కాలనీవాసులు మరియు ఆ ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నిబద్ధతతో పని చేస్తామని మున్సిపల్ సిబ్బంది ప్రతిజ్ఞ

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ పురపాలక సంఘ కార్యాలయంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 తొంభై తొమ్మిది రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం ప్రజలకు సమర్థవంతమైన, పారదర్శకమైన, వేగవంతమైన పరిపాలనను అందించడం అన్నారు. నేటి నుంచి రాబోయే 99 రోజులలో పట్టణ అభివృద్ధికి సంబంధించిన ముఖ్యమైన అంశాలైన పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, రోడ్ల నిర్మాణం, అభివృద్ధి, కాలువల నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు మరియు పర్యావరణ పరిరక్షణ పై ప్రత్యేక దృష్టి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటికి తక్షణ పరిష్కారాలు అందించేందుకు మున్సిపల్ శాఖలోని అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయనున్నాయని అన్నారు. పట్టణ అభివృద్ధి మరియు ప్రజా సేవల మెరుగుదల కోసం ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేయడానికి మున్సిపల్ యంత్రాంగం కట్టుబడి ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రజల నుంచి సహకారం అత్యంత ముఖ్యం అన్నారు. అందరు కలిసి పనిచేస్తే మన పట్టణాన్ని శుభ్రమైన, సుందరమైన మరియు అభివృద్ధి చెందిన పట్టణంగా తీర్చిదిద్దగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు పి. కృష్ణ ప్రసాద్, టి.రాజేశ్వరి, ఈ.రాజేశ్వరి, ఎం.ఏ. సమీర్, వి.వసంత్, బి. ప్రదీప్, వినయ్ సామ్యూల్, ఎం.గోపి కృష్ణ, టి.యం.సి. ఎ. రఘురాం తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డుగా గుండెపోటుతో చనిపోయిన ఎలవేని ప్రశాంత్ కుటుంబానికి పరమర్శ

- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి
2 వ వార్డు కౌన్సిలర్ ఏనుగు జ్యోతి తిరుపతి రెడ్డిలి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్న శాత్రాజుపల్లెకు చెందిన "ఎలవేని ప్రశాంత్"(32) అనే యువకుడు ఆకస్మికంగా మరణించగా, వారి భౌతిక కాయానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మాజీ సింగిల్ విండో చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం, రేగుల రాజేశం, నల్ల సతీష్ రెడ్డి , వనపర్తి సురేష్ ,స్తంబంపల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.





# జి.ఎం ఎన్.రాధాకృష్ణ సమీక్ష సమావేశం

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి:**

మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో శుక్రవారం ఉన్నత అధికారులతో ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ సమీక్ష సమావేశం నిర్వహించినారు. బొగ్గు ఉత్పత్తి పై రాధాకృష్ణ ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగింది అనడానికి కోల్ బెల్ట్ రహదారి పై పరిగెడుతున్న లారీలు సాక్ష్యంగా కనిపిస్తున్నాయి. పగలు రాత్రి అంటూ తేడ లేకుండా నిరంతరం గనుల పైకి ఫ్లైయింగ్ స్క్వాడ్ మాదిరిగా అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించడం రాధాకృష్ణ తన శైలిల మారింది. పని చేసే కార్మికులతో స్నేహపూర్వకంగా ఉండటం గనుల పై సామాన్యుడి మాదిరిగా తిరుగుతుండటంతో ఏరియా వ్యాప్తంగా చర్చ జరుగుతుంది. శుక్రవారం అధికారులతో మాట్లాడిన రాధాకృష్ణ అకౌంట్స్ లో జాప్యం జరగకుండా ప్రతిదీ కూడా అధికారులు సమీక్షించి చూడాలని అన్నారు. ఏరియాలో జరుగుతున్న వివిధ కార్యక్రమాలు, పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. విధుల్లో నిర్లక్ష్యం, అలసత్వం ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏ.జీ.ఏం, ఎఫ్ అండ్ ఎ ఆర్.వి.ఎస్.ఆర్.కే ప్రసాద్, ఏ,జీ.ఏం ఈ అండ్ ఏం బాలాజీ భగవతే జ, డి.జి.ఎం పర్సనల్ సి.హెచ్ అశోక్, ఏరియాలోని ఉన్నత అధికారులు పాల్గొన్నారు.




# ఆటల పోటీలు ప్రారంభించిన ఎన్.శ్రీవాణి రాధాకృష్ణ

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం పట్టణ సి.ఇ.ఆర్ క్లబ్ కేంద్రంగా ఆటల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏరియా సింగరేణి సేవ సమితి అధ్యక్షురాలు ఎన్.శ్రీవాణి రాధాకృష్ణ ఆటల పోటీలను ప్రారంభించారు. బాంబ్ ఇన్ బ్లాస్ట్, త్రో బాల్, గ్రూప్ డాన్సులు, స్కిట్ వంటి కార్యక్రమంలో కార్మిక కుటుంబాల నుండి మహిళలు, మహిళ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున బహుమతి ప్రధానోత్సవం ఉంటుందని ఎన్.శ్రీవాణి రాధాకృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనికేషన్ సెల్, సేవా సమితి సమన్వయ అధికారి ఆర్. సత్యనారాయణ, మహిళా ఉద్యోగులు, చుట్టుపక్క ప్రాంత మహిళలు, సేవ సభ్యులు పాల్గొన్నారు.



# విధులు కేటాయించాలని డిమాండ్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ సెక్యూరిటీ సిబ్బంది శుక్రవారం జిఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నిరసన వ్యక్తం చేసిన సెక్యూరిటీ గార్డ్స్ మాట్లాడుతూ మందమర్రి ఏరియాలో గత పది సంవత్సరాలుగా 213 మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత కాంట్రాక్ట్ వి.పి వర్గీస్ సెక్యూరిటీ టెండర్ ముగియడంతో ప్రవేట్ సెక్యూరిటీ గార్డ్స్ డ్యూటీలను నిలుపుదల చేశారని తెలిపారు. నూతన టెండర్ ఒప్పందం జరిగిందని అయినప్పటికీ టెండర్ అమలు చేయకపోవడంతో 213 మంది గార్డ్స్ విధులు లేక తమ కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతు కుటుంబ పోషణ ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి యాజమాన్యం చొరవ తీసుకొని సెక్యూరిటీ గార్డ్స్ ను విధులోకి తీసుకోవాలని వేడుకున్నారు. పాత టెండర్ ఉన్న విధంగానే 126 పోస్టులను కొనసాగించే విధంగా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోస్టులు తగ్గించిన ఎడల 213 మందికి డ్యూటీలు లేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతారని ఆవేదన వ్యక్తం చేశారు.




# "డిజిటల్ అరెస్ట్"


- ఎవరైనా నిజంగా మిమ్మల్ని ఆన్‌లైన్‌లో అరెస్టు చేయగలరా?

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

లేదు. ఇది సైబర్ మోసం. స్కామర్లు ఆర్.బి.ఐ, పోలీసులు లేదా ప్రభుత్వ సంస్థల పేర్లను దుర్వినియోగం చేసి ప్రజలను భయపెట్టి డబ్బు చెల్లించమని లేదా వ్యక్తిగత వివరాలను పంచుకోవాలని భయపెడతారు.

**గుర్తుంచుకోవలసిన విషయాలను ఈ విధంగా పేర్కొన్నారు.**

-ఆడియో / వీడియో కాల్స్ లేదా మెసేజ్‌ల ద్వారా అరెస్ట్ జరగదు
-ఆర్థిక/వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దు
- కాలర్ యొక్క ప్రామాణికతను ఎల్లప్పుడూ ధృవీకరించండి
-సందేహం ఉంటే మీ బ్యాంకును సంప్రదించండి
సమాచారం తెలుసుకోండి సురక్షితంగా ఉండండి.
ఞ 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు లేదా www.cybercrime.gov.ఱఅ కు వెంటనే ఫిర్యాదు చేయండి.



# కొదురుపాక అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం

## ఏఎల్ ఎం ఎస్సి కమిటీ ఏర్పాటు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం లోని కొదురుపాక గ్రామంలోని అంగన్వాడి సెంటర్ 1మరియు 4ష్ర సెంటర్లలో మాతనంగా ఎన్నికైనా గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో సర్పంచ్ కత్తెరపాక మంజుల సుధాకర్ చైర్ పర్సన్ గా 11 మంది సభ్యులతో ఏఎల్ ఎం ఎస్సి కమిటీ ఏర్పాటు చేయనైనది. ఈ కమిటి లో గర్భిణీలు బాలింతలు (6-3) సంవ పిల్లల తల్లులు 3-5'- సం॥ పిల్లల తల్లులు హెల్త్ సూపరవైజర్. కళావతి ఏయన్ఎమ్ వినోద ఆశ వర్కర్లు, మహేంద్ర సైన్స్ టీచర్ రవి కుమార్ ఉపసర్పంచ్ గోపాల్ గౌడ్ వార్డు మెంబర్స్ దీక్షిత్, బాస్కర్ శ్రీను అంగన్వాడి టీచర్లు పద్మ.చంద్రకళ విఓ మమత వార్డు మెంబర్స్ అందరూ పాల్గొన్నారు.



# మునుగోడు అభివృద్ధి చెందాలంటే మంత్రి పదవి కావాలి

- లక్ష సంతకాల సేకరణ కార్యక్రమం - ఆల్ ఇండియా జనతా పరివార్ పార్టీ నల్గొండ జిల్లా కోఆర్డినేటర్: మహమ్మద్ రఫీ

**నీలగిరి వార్త చండూరు మండలం మార్చి 6**

75 సంవత్సరాల స్వతంత్ర భారత దేశంలో పార్లమెంటరీ వ్యవస్థ ఏర్పడినప్పటి నుండి మును"గోడు"తీర్చడంలో రాష్ట్ర ప్రభుత్వాల శ్రద్ధ కనిపించలేదు. మునుగోడు నియోజకవర్గం హైదరాబాదుకు కూతవేటు దూరంలో ఉన్న నియోజకవర్గ.కానీ అభివృద్ధిలో వెనుకబడి ఉన్న నియోజకవర్గం అని ఆల్ ఇండియా జనతా పరివార్ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ మహమ్మద్ రఫీ శుక్రవారం నల్గొండ జిల్లా చండూరు లో ఒక ప్రకటనలో తెలిపాడు.ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే మునుగోడు నియోజకవర్గానికి మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ నియోజక అభివృద్ధికి కావలసిన వసతుల గురించి లక్ష సంతకాల సేకరణతో ఉత్తరాలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి చేర విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపాడు.మును"గోడు" తీరాలంటే నియోజకవర్గంలోని మండలాలలో నాణ్యమైన విద్యా కోసం గురుకులాలు, మోడల్ స్కూల్, ఐటిఐ/ డిప్లమో, ఇంటర్,డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేయాలి. చేతి వృత్తి కార్మికులను చేనేత (గార్మెంట్స్) ఇత్తడి లోహ చిన్న మధ్యతర పరిశ్రమలు ఏర్పాటు చేయాలి. యువతకు ఉద్యోగ ఉపాధి సాధనకై నైపుణ్య శిక్షణ కల్పించాలి.బస్సు డిపో,కోర్టు,100 పడకల మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేయాలి.

# రైస్ మిల్లులపై కొరడా ఝుళిపించిన రెవెన్యూ అధికారులు

- 4 రైస్ మిల్లులపై క్రిమినల్ కేసులు 21 రైస్ మిల్లులపై పంచ నామాలు, సంబంధిత పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు. మిగిలిన 3 రైస్ మిల్లులపై కూడా క్రిమినల్ కేసులు నమోదు కు చర్యలు.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి : నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లాలో ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2021- 22, 2022-23 రబి మార్కెటింగ్ సీజన్ 2023- 24 కాలంలో ప్రభుత్వానికి అందజేయవలసిన కస్టం మిల్లింగ్ రైస్ సరఫరా లో మొత్తం 56 రైస్ మిల్లులు బకాయిలు అయినట్లు గుర్తించబడింది పరిమాణం 39, 362 మెట్రిక్ టన్నుల ప్రభుత్వ నిబంధన ప్రకారం బకాయిల పరిమాణం పై 25% జరిమానా విధించబడుతుంది. అందువల్ల రైస్ మిల్లు జరిమానా తో కలిపి మొత్తం వసూలు చేయవలసిన పరిమాణం 49, 203 మెట్రిక్ టన్నులు, ఈ మొత్తం మెట్రిక్ టన్నులలో ఇప్పటివరకు 28 రైస్ బిల్లుల నుండి 14,120 మెట్రిక్ టన్నులు వసూలు చేయబడింది. మిగిలిన 35, 082 మెట్రిక్ టన్నుల సుమారు ఒక 126 కోట్ల రూపాయల విలువైన సీఎంఆర్ ఇంకా సంబంధిత రైస్ మిల్లుల నుండి వసూలు చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే నాలుగు రైస్ మిల్లులపై క్రిమినల్ కేసులు నమోదు చేయబడ్డాయి, 21 రైస్ మిల్లులపై పంచ నామాలు నిర్వహించబడినవి. సంబంధిత పోలీస్ స్టేషన్లో కేసుల్లో నమోదు చేయుటకు దరఖాస్తులు ఇచ్చినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన మూడు రైస్ మిల్లులపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అధికారులు తెలిపారు. అదే విధంగా ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024-25 కు సంబంధించిన చివరి తేదీ 16- 02 -2026 తో ముగిసిన అనంతరం అదనంగా 21 రైస్ మిల్లులు 24,623 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ సరఫరా లో బకాయిలు ఉన్నట్లు గుర్తించబడింది సుమారు దీని అంచనా విలువ 94. 89 కోట్ల రూపాయలు కాగా ఈ కేసుల్లో పంచ నామాలు



నిర్వహించబడినవి. సంబంధిత మిల్లర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయబడినవని తెలంగాణ సివిల్ సప్లై కమిషనర్ హైదరాబాద్ జారీ చేసిన తాజా మార్గదర్శకాల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసే ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఇకపై బకాయిలు రికవరీ చేయుటకు రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం సమాంతరంగా చర్యలు ప్రారంభమయ్యాయి. సీఎంఆర్ లావాదేవీలలో ఏవైనా అక్రమాలు లేదా తేడాలు గమనిస్తే వాటిని అత్యంత తీవ్రంగా పరిగణించి సంబంధిత రైస్ మిల్లర్ పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని అధికారులు తెలిపారు. కాబట్టి సంబంధిత రైస్ మిల్లర్లు పెండింగ్లో ఉన్న సీఎంఆర్ బకాయిలను తక్షణమే చెల్లించాలని లేనియెడల చట్టపరమైన రెవెన్యూ రికవరీ చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని వారు తెలిపారు.

# వార్డు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర

- హామీల అమలులో రికార్డు సృష్టిస్తున్న కౌన్సిలర్ శ్రీధర్ గుప్తా!

**ఎల్లారెడ్డి ప్రతినిధి: నీలగిరి వార్త:**


ఎన్నికల ముందు ఆకాశమే హద్దుగా హామీలు గుప్పించి, గెలిచిన తర్వాత వాటిని విస్మరించడం నేటి రాజకీయాల్లో పరిపాటిగా మారింది. కానీ, ఎల్లారెడ్డి మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్ సిద్ధి శ్రీధర్ గుప్తా మాత్రం ఇందుకు భిన్నంగా తాను ఇచ్చిన ప్రతి మాటను తూచా తప్పకుండా అమలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.అక్షయ - సాయి రాఘవ వివాహానికి ఆర్థిక సాయ

తన వార్డులో ఏ ఆడపిల్ల వివాహం జరిగినా ₹1,000 ఆర్థిక సాయం అందజేస్తానని శ్రీధర్ గుప్తా తన సొంత మేనిఫెస్టోలో ప్రకటించారు. ఆ మాటను నిలబెట్టుకుంటూ, గురువారం వార్డులోని అక్షయ మరియు సాయి రాఘవ ల వివాహ వేడుకకు శ్రీధర్ గుప్తా - హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి, మేనిఫెస్టో ప్రకారం ₹1,000 నగదుతో పాటు చీర, సారెను అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు.

ఆదర్శప్రాయమైన 'వ్యక్తిగత మేనిఫెస్టో'లోని ఇతర అంశాలు:

కేవలం పెళ్లిళ్లకు మాత్రమే కాకుండా, వార్డు ప్రజల సంక్షేమం కోసం ఆయన ప్రకటించిన మరిన్ని హామీలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి:

- ఆడపిల్ల జన్మిస్తే: ₹1,000 కానుక.
- అంత్యక్రియల సాయం: ఎవరైనా మరణిస్తే తక్షణ సాయంగా ₹1,000.
- ఉచిత వైద్యం: ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఉచిత ఆరోగ్య శిబిరాల ఏర్పాటు.




-వార్డు వసతులు: ప్రజల అవసరార్థం సొంతంగా 'బాడీ ఫ్రీజర్' ఏర్పాటు.
- అవినీతి రహిత పాలన: ఇళ్ల నిర్మాణ అనుమతుల్లో రూపాయి అవినీతి లేకుండా పూర్తి సహకారం.

స్వతంత్ర అభ్యర్థిగా గెలిచి, సేవా దృక్పథంతో పనిచేస్తున్న శ్రీధర్ గుప్తాను చూసి పట్టణ ప్రజలు "శభాష్ శ్రీధర్ గుప్తా" అంటూ ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. నేటి తరం రాజకీయ నాయకులు శ్రీధర్ గుప్తాను ఆదర్శంగా తీసుకోవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమానికి అపురూప స్పందన మెడికల్ ఆఫీసర్ సాయి ఈశ్వని

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ కాలనీలో గల అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా ఆరోగ్య వైద్య శిబిరం 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మెగా ఆరోగ్య ఉచిత శిబిరానికి 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమానికి వివిధ వార్డు ప్రజల సౌకర్య నిమిత్తం అంబులెన్సును ఏర్పాటు చేయడంతో ప్రజలు పెద్ద ఎత్తున హాస్పిటల్కు రావడం జరిగింది. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ సాయి ఈశ్వని మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించే అందుకే చేపట్టిన ప్రజా పాలన అన్నారు. 99 రోజుల ప్రజా పాలన ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా ఇందిరానగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవీందర్ గౌడ్ గారి మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, గైనకాలజిస్ట్, ఆర్తో డెంటల్, ఆప్టికల్, జనరల్, ఎక్రే , ఆరుగురు డాక్టర్లచే వైద్య పరీక్షలు చేయించడం జరిగిందని, అందరికీ ఉచితంగా మందులు, బ్లడ్ టెస్టులు, ఎక్సరే ఇంజక్షన్ చిన్నపిల్లలకు వైద్యం



అందించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ రామ్ రెడ్డి, డాక్టర్స్ దివ్య ,శిరీష, హరికృష్ణరావు, యామిమా, రాహుల్, ప్రదీప్ కుమార్, శ్రవణ్ కుమార్, అనిల్ కుమార్, రమ్య, కార్తీక్, మైథిరెడ్డి,23 వ వార్డు కౌన్సిలర్ యూనుస్ ఏఎన్ఎంఎస్ ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

# రోడ్డు అక్రమణాలపై సమగ్ర విచారణ జరపాలి

- అక్రమణలు తొలగించి దోషులు ఎంతటి వారైనా ప్రజా కోర్టులో శిక్షించాలి
- సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు

**కరీంనగర్ నీలగిరి వార్త**

కరీంనగర్ నగరంలో కొందరు ప్రజాప్రతినిధులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ రోడ్లను ప్రభుత్వ ఆస్తులను అక్రమలకు గురిచేసారని వీరిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించి ప్రభుత్వం ఆస్తిని స్వాధీనం చేసుకోవాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పైడిపల్లి రాజు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కరీంనగర్ నగరాన్ని ప్రజాప్రతినిధులే ప్రభుత్వ ఆస్తులను కబ్జాలు చేస్తూ జైలుకు పోయారని అయినా వీరి వక్రబుద్ధి మారడం లేదని ప్రభుత్వ ఆస్తులను, రోడ్లను కబ్జా చేస్తూ ప్రజాదనాన్ని కొల్లగొట్టుతున్న పట్టించుకునే అధికారులు జిల్లాలో లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. నూతనంగా ఎన్నికైన మేయర్ కు చిత్తశుద్ధి ఉంటే వెంటనే కబ్జాలకు గురైన స్థలాలను కాపాడాలని రామచంద్రాపూర్ కాలనీ భగత్ నగర్ లో రోడ్లను మూసేసి భవనాలు నిర్మించారంటే ఎంత స్థాయిలో కబ్జాలు జరుగుతున్నాయో అర్థం చేసుకోవాలని కబ్జాల వైపు మున్సిపల్ అధికారులు కన్నెత్తి చూడకపోవడం చూస్తుంటే వారి అవినీతి ఎంత ఉందో అర్థం చేసుకోవాలన్నారు. గతంలో ఒక లెక్క ఇప్పుడు ఒక లెక్క అని ఊక దంపుడు ఉపన్యాసాలు ఇచ్చిన బండి సంజయ్ కి కబ్జాలు కనబడడం లేదా అని ప్రశ్నించారు. అక్రమనలకు అవినీతి పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చెప్పిన



బండి సంజయ్ రామచంద్రాపూర్ కాలనీ, భగత్ నగర్ లో తమ పార్టీ ప్రజా ప్రతినిధులు చేసిన కబ్జాపై మాట్లాడాలన్నారు. నగర పాలక సంస్థ పరిధిలో ఖాళీ స్థలాలకు ఇంటి నెంబర్లు వేసి అమ్మిన చరిత్రఉందని, చెరువులు, కుంటలను, పరం పోగు భూములను మాయం చేసిన ప్రజాప్రతినిధులు ఉన్నారని రానున్న కాలంలో వీటన్నింటిని బహిర్గతం చేసి ప్రజా ఆందోళన చేపడుతామని పైడిపల్లి రాజు హెచ్చరించారు.







## ఆసక్తిగా సాగే..'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'

టాలీవుడ్ సీనియర్ నటీనటులు శివాజీ, లయ సుదీర్ఘ విరామం తర్వాత జంటగా నటించిన చిత్రం 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'. సుధీర్ శ్రీరామ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ క్రైమ్ కామెడీ డ్రామాను శివాజీ స్వయంగా నిర్మించారు. భారీ అంచనాల మధ్య శుక్రవారం విడుదలైంది. హార్సిలి హిల్స్‌లో నివసించే శ్రీరామ్ (శివాజీ) ఒక నిజాయితీ గల పంచాయతీ కార్యదర్శి. తన భార్య ఉత్తర (లయ), రీల్స్ పిచ్చితో వింత పనులు చేసే కొడుకు నితిన్ అలియాస్ బిట్టు (రోహన్)తో కలిసి సాధారణ జీవితం గడుపుతుంటాడు. అయితే, ఆడవాళ్ల పిచ్చి ఉన్న స్థానిక ఎస్సై విక్రమ్ వాసుదేవ్ (ప్రిన్స్), శ్రీరామ్ లేని సమయంలో ఉత్తరపై కన్నేసి వారి ఇంటికి వస్తాడు. కానీ ఊహించని విధంగా శ్రీరామ్ కొడుకు చేతిలో ఆ ఎస్సై హత్యకు గురవుతాడు. అసలు కథ ఇక్కడే మొదలవుతుంది. ఆ హత్య కేసు నుండి తన కుటుంబాన్ని కాపాడుకోవడానికి శ్రీరామ్ ఏం చేశాడు? శవాన్ని మాయం చేసే క్రమంలో వారు ఎదుర్కొన్న ఇబ్బందులేంటి? మరోవైపు కోటి రూపాయల గిఫ్ట్ బ్యాగ్ కోసం ఎమ్మెల్యే తిమ్మప్ప (శరత్ లోహితాశ్వ) గ్యాంగ్ శ్రీరామ్ వెంట ఎందుకు పడింది? ఈ గందరగోళంలో కానిస్టేబుల్ సుధీర్ (ధనరాజ్) పాత్ర ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానమే ఈ చిత్రం. దర్శకుడు సుధీర్ శ్రీరామ్ ఒక డార్క్ క్రైమ్ థ్రిల్లర్‌ను వినోదాత్మకంగా మలచడంలో సఫలమయ్యాడని చెప్పవచ్చు. కథలో పెద్దగా కొత్తదనం లేకపోయినప్పటికీ, పాత్రల చిత్రణ మరియు కథనాన్ని నడిపించిన తీరు ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా సినిమా ఆరంభంలో పాత్రల పరిచయం, ఆ తర్వాత వచ్చే మలుపులు ప్రేక్షకుడిని కథలోకి తీసుకెళ్తాయి. అయితే ఎప్పుడైతే హత్య జరుగుతుందో, అక్కడి నుండి కథ థ్రిల్లింగ్ మోడ్‌లోకి మారుతుంది. శవాన్ని మాయం చేసేందుకు హీరో వేసే ప్లాన్లు, మరోవైపు ఎమ్మెల్యే మనుషుల నుంచి తప్పించుకునే సీన్లు ఆసక్తిని కలిగిస్తాయి. అయితే, ద్వితీయార్థంలో అక్కడక్కడా కథనం కాస్త నెమ్మదించినట్లు అనిపిస్తుంది. శివాజీ తనదైన టైమింగ్ మరియు అనుభవంతో శ్రీరామ్ పాత్రలో ఒదిగిపోయారు. మధ్యతరగతి తండ్రి పడే తపనను చక్కగా పండించారు. చాలా కాలం తర్వాత తెరపై కనిపించినా, తన నటనతో అలరించింది లయ. ఇక కొడుకు పాత్రలో రోహన్ తన అల్లరితో నవ్వించగా, ధనరాజ్ పాత్ర చివరిలో సర్ప్రైజ్ చేస్తుంది.




## వృషకర్మ గ్లింప్స్ అద్భుతం: సుకుమార్

యువసామ్రాట్ నాగచైతన్య నటిస్తున్న మిథికల్ థ్రిల్లర్ 'వృషకర్మ' ఫస్ట్ గ్లింప్స్ సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఈ గ్లింప్స్ చూసిన ప్రముఖ దర్శకుడు సుకుమార్, చిత్ర బృందంపై ప్రశంసల వర్షం కురిపించారు. సుకుమార్ రైటింగ్స్ కూడా ఈ నిర్మాణంలో భాగస్వామి కావడంతో, ఆయన ఈ అవుట్‌పుట్ పట్ల ఎంతో సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.సుకుమార్ అభినందనలపై నాగచైతన్య ట్విట్టర్ (ఎక్స్) వేదికగా స్పందిస్తూ.. 'థాంక్యూ సుకుమార్ గారు. మీలాంటి విజనరీ నుంచి ఇలాంటి మాటలు రావడం మాకు ఎంతో గౌరవంగా ఉంది. మీ ప్రశంసలు మాకు ఎంతో స్ఫూర్తినిస్తాయి' అంటూ కృతజ్ఞతలు తెలిపారు. కార్తీక్ దండు రూపొందించిన ఈ సూపర్ నేచురల్ ప్రపంచం సుకుమార్‌ను సైతం ఆశ్చర్యపరిచిందని చైతూ ట్వీట్ ద్వారా స్పష్టమవుతోంది. గతంలో కార్తీక్ దండు రూపొందించిన 'విరూపాక్ష' చిత్రానికి సుకుమార్ స్క్రీన్ ప్లే అందించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు 'వృషకర్మ'తో తన శిష్యుడు మరో అద్భుతాన్ని వెండితెరపై ఆవిష్కరించబోతున్నాడని సుకుమార్ కాన్ఫిడెంట్‌గా ఉన్నారు. దీంతో ఈ గురు–శిష్యుల బాండింగ్.. చైతన్యతో వారి అనుబంధం సినిమాపై అంచనాలను రెట్టింపు చేసింది.



## మాస్ రోల్‌లో శర్వానంద్..భోగి

ఇటీవలే 'నారీ నారీ నడుమ మురారి'తో క్లాస్ హిట్ అందుకున్న శర్వానంద్, ఇప్పుడు రూట్ మార్చి పూర్తి స్థాయి మాస్ రోల్‌లో కనిపించబోతున్నారు. సంపత్ నంది దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'భోగి' చిత్రంలో నటిస్తుండగా. ఈ సినిమాలో అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయతి హీరోయిన్లుగా నటిస్తున్నారు. 'ధమాకా' ఫేమ్ భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తుండటంతో పాటలపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన శర్వానంద్ లుక్ చూస్తుంటే, బాక్సాఫీస్ వద్ద ఈసారి మాస్ జాతర ఖాయమనిపిస్తోంది. దీనికి తోడు నేడు శర్వానంద్ పుట్టినరోజును పురస్కరించుకుని మేకర్స్ ఒక స్పెషల్ రఫ్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. దర్శకుడు సంపత్ నంది ఈ పోస్టర్‌ను షేర్ చేస్తూ.. 'మొన్న గంగని చూశారు.. ఇప్పుడు పెను గంగని చూడండి' అంటూ తన హీరో క్యారెక్టర్‌కు పవర్‌ఫుల్ ఎలివేషన్ ఇచ్చారు. ఈ పోస్టర్‌లో శర్వానంద్ గడ్డంతో, ఇంటెన్స్ లుక్‌లో చాలా డైనమిక్ గా కనిపిస్తున్నారు. శర్వానంద్ కెరీర్‌లోనే ఇది మోస్ట్ మాస్ ఫిల్మ్ అవుతుందని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. ఇక శ్రీ శ్రీనివాస సాయి ఆర్ట్స్ బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఈ చిత్రాన్ని ఆగస్ట్ 28, 2026న ప్రపంచవ్యాప్తంగా విడుదల ప్రకటించారు.



## పుట్టినరోజున శ్రీవారిని దర్శించుకున్న జాన్వీ

జాన్వీ కపూర్ తన పుట్టినరోజు సందర్భంగా కలియుగ దైవం శ్రీవారిని దర్శించుకున్నారు. మార్చి 6 తన 29వ పుట్టినరోజును పురస్కరించుకుని తిరుమల వేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం కోసం కాలిబాటన తిరుమలకు చేరుకున్నారు. తన పిన్ని నటి మహేశ్వరితో మెట్లమార్గంలో కొండపైకి చేరుకున్న జాన్వీ తెల్లవారుజామున వి.ఐ.పి బ్రేక్ దర్శనంలో స్వామివారిని దర్శించుకుంది. దర్శనం అనంతరం జాన్వీకి రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వచనాలు అందజేయగా, ఆలయ అధికారులు తీర్థప్రసాదాలను అందించారు. సాంప్రదాయ పట్టు వస్త్రాల్లో మెరిసిపోతున్న జాన్వీని చూసేందుకు భక్తులు ఎగబడగా, ఆమె ఎంతో ఓపికతో వారితో సెల్ఫీలు దిగుతూ కన్పించారు.